నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
27 ఏప్రిల్ 2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల

# 158 నామినేషన్లకు ఆమోదం




- ఒంగోలు అసెంబ్లీ పరిధిలో అధికంగా నామినేషన్లు
- బరిలో 79 స్వతంత్ర అభ్యర్థులు
- ఒంగోలు పార్లమెంట్‌లో మరో 25 మంది
- దర్శి, కనిగిరిలో సింగిల్ ఈవిఎంకు ఛాన్స్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ముగియడంతో అధికారులు స్క్రూట్నీ నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్‌తో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 206 మంది అభ్యర్థులు వివిధ పార్టీల నుంచి, స్వతంత్ర అభ్యర్థులుగా 354 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. శుక్రవారం నిర్వహించిన స్క్రూట్నీలో 48 నామినేషన్లను తిరస్కరించి 158 నామినేషన్లను ఆమోదించారు. ఒంగోలు పార్లమెంట్ స్థానానికి 32 మంది అభ్యర్థులు 61 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 25

## కూటమి శక్తిని తట్టుకునే శక్తి ఏదీ లేదు





- కందుకూరులో వేమిరెడ్డి, ఇంటూరిని గెలిపించండి
- గుడ్లూరుకు వరకు స్వర్ణాంధ్ర సాకార యాత్రలో బాలకృష్ణ

9 లో...

## మహిళలకు ఆర్థిక భరోసా కల్పించింది తెదేపానే: ఝాన్సీ



6 లో...

# సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

- చంద్రన్న సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం
- సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి
- ఒంగోలును సుందరంగా తీర్చిదిద్దుతా
- 23 డివిజన్‌లో దామచర్ల ఎన్నికల ప్రచారం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ శుక్రవారం నగరంలోని 23వ డివిజన్‌లో పర్యటించారు. కోటవీధిలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి దామచర్ల ఇంటింటా పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి, పథకాలపై అవగాహన కల్పించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని వివరించారు. సైకో జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఓటు రూపంలో వైసిపి సర్కార్‌కు

## రైతులను నట్టేట ముంచిన జగన్ ప్రభుత్వం



- చెరువుకొమ్ముపాలెం, పోతకమూరు, తూర్పువీరాయపాలెంలో విస్తృత ప్రచారం
- గొట్టిపాటి లక్ష్మికి మద్దతుగా మహిళలు

వివరాలు 6లో




7 లో...

## మే 13న ఓటేద్దాం

- జిల్లా వ్యాప్తంగా ఓటు వినియోగంపై స్వీప్ విస్తృత అవగాహన
- సైకత శిల్పాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్‌కుమార్

## అనగాని సమక్షంలో టీడీపీలో చేరిన కాపు సోదరులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గుళ్ళ పల్లి గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు కాపు వర్గానికి చెందిన పదిమంది బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు ఆధ్వర్యంలో శుక్రవారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే అనగాని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, ఎం ఆర్ కె మూర్తి, కాటూరి ఏడుకొండలు, ఆకురాతి సుబ్రమణ్యం, కట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ భక్తి గీతాలాపన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని భీమా వారిపాలెం రామాలయం ఎదురు ఉన్న మహాలక్ష్మి అమ్మ వారి చెట్టు దగ్గర విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో లలితా సహస్ర నామం, మనిద్వీప వర్ణన, అష్టలక్ష్మి స్తోత్రం పాటలు పాడటం జరిగింది. తదనంతరం మహిళలకు రజని పండు తాంబూలం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కదిరి బాబురావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు కశీదు నారాయణ కుమారుడు నరేష్, మధుమితల వివాహం సందర్భంగా శుక్రవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు కదిరిబాబురావు, పలువురు నాయకులతో కలిసి పెండ్లికుమారుడు నరేష్‌ను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సి.ఎస్.పురం పట్టణానికి చెందిన దిబ్బమడుగు వెంకటేశ్వర్లు కుమార్తె అరుణ గురుప్రసాద్‌ల వివాహం సందర్భంగా పెండ్లి కుమార్తె అరుణను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు ఉన్నారు.

## 24 నామినేషన్లకు ఆమోదం, 4 నామినేషన్లు తిరస్కరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112- గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు ఆర్ఓ అధికారి డీ.నాగజ్యోతి ఆధ్వర్యంలో నామినేషన్ పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నామినేషన్ దాఖలు చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు పాల్గొనడం జరిగినది. అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల అధికారి ప్రతి నామినేషన్ పరిశీలించి ఈసీఐ నిబంధనల ప్రకారం 24 అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించి 4 అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించడం జరిగినది.

# 19, 20 వార్డు ఎన్నికల ప్రచారంలో నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయితీ, 19, 20 వార్డులకు కృష్ణా థియేటర్ వద్ద నుండి గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి గిద్దలూరు నగర పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్ల, కో ఆప్షన్ సభ్యులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో అట్టహాసంగా ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. నవరత్నాల అమలుతో ప్రతి పేద కుటుంబము సంతోషంగా ఉంది. ప్రతిపక్ష టిడిపి పార్టీ వాళ్లు ఎన్ని రకాలుగా ప్రలోభ పెట్టిన జనం మాత్రం జగన్ వెంటే జగన్ మాత్రం జనం వెంటే. మంచి జరిగి ఉంటేనే ఓటెయ్యండి అని అడిగే నాయకుడు దేశంలో ఎక్కడా లేడు అది జగనన్నకే సాధ్యమైంది. ఒక్క అవకాశం ఇవ్వండి గిద్దలూరు అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తా అది ఎంత కష్టమైనా సరే గిద్దలూరును అభివృద్ధి చేసే బాధ్యత నా భుజాల మీద తీసు కున్న ఇది జగనన్న నాకు ఇచ్చిన గొప్ప అవకాశం దయచేసి ఆదరించి ఓటు వేయండి ఫ్యాను గుర్తుకే మీ ఓటు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థి గా చెవి రెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశీర్వదించి జగనన్నకు మూడోసారి ముచ్చటగా గిద్దలూరు గడ్డ వైసిపి అడ్డా అని నిరూపించుకుందామన్నారు. ఎన్నికల ప్రచారం ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్ది రామకృష్ణ, 19వ వార్డు వైస్ చైర్మన్ ఖాతా దీపిక, 20వ వార్డ్ కౌన్సిలర్ ఎస్.రిబ్కా భర్త క్రిస్టియన్ మైనార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోన రంజిత్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి కౌన్సిలర్ పెద్దవలి, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## ఎస్సీలను అవమానపరచినది చంద్రబాబు నాయుడే



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో గత 29 సంవత్సరాలుగా ఎస్సీలను రకరకాలుగా హింసించి అవమానపరచి మానసికంగా శారీరకంగా హింసించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దావూరి నాగమల్లేశ్వరరావు అన్నారు.శుక్రవారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కనీసం టిడిపి ఆఫీసులోకి ఎస్సీలను రానిచ్చే పరిస్థితి కానీ,వారిని పక్కన కూర్చో పెట్టుకునే పరిస్థితి కానీ చంద్రబాబు నాయుడుకు లేదని ఆయన అన్నారు.దేశంలో బిజెపి రకరకాలుగా క్రిస్టియన్లను,మైనారిటీ లను హింసిస్తూ ఉంటే మణిపూర్ రాష్ట్రంలో వేల మందిని ఊచకోత కోసి చంపుతూ ఉంటే మాట్లాడని చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లు బిజెపితో జతకట్టి ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికలలో ఎలా పోటీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. మణిపూర్ విషయంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం ఆచర్యలను ఖండించిందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని కూడా రావణకాష్టంల చేయాలనే ఉద్దేశంతోనే పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రంలోకి బిజెపిని తీసుకువచ్చి టిడిపితో జత కట్టించాడని నాగమల్లేశ్వరరావు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గానికి మరియు మైనారిటీలకు పెద్దపీట వేసిన అత్యున్నత స్థానం కల్పించిన వ్యక్తి నా ఎస్సీ,నాఎస్టీ, నా బిసి,మైనారిటీలకు ఇంచుమించుగా 100 సీట్లు ఇచ్చి సామాజిక న్యాయానికి గొప్ప పీట వేసిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదవాడికి పెత్తందారుకు మధ్య జరుగుతున్నదని ఆయన అన్నారు. లేనివాడి పక్షాన జగన్మోహన్ రెడ్డి యుద్ధాలు చేస్తుంటే ఉన్నవాడి పక్షాన చంద్రబాబు నాయుడు యుద్ధాలు చేస్తున్నారని,ప్రతి నియోజకవర్గంలో ఎస్సీలు 30 వేల నుంచి లక్ష వరకు ఓటు బ్యాంకు ఉంది కనుక ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి బలపరిచిన ప్రతి ఎమ్మెల్యే అభ్యర్థికి ఎస్సీలు అంతా ఓట్లు వేసి అందరినీ గెలిపించవలసిందిగా కోరుచున్నానన్నారు. మరియు ముఖ్యంగా వేమూరు నియోజ కవర్గం వైఎస్ ఆర్సిపి అభ్యర్థిగా వరికూటి అశోక్ బాబుని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుచున్నానన్నారు.ప్రజలు చల్లని దీవెనలు దేవుళ్ళ ఆశీస్సులు ఆయనకు ఎప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నానని మల్లేశ్వరరావు తెలిపారు .

## షార్ట్ సర్క్యూట్తో వరిగడ్డి దగ్ధం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: రైలు పేట రోడ్డులో పశువులు తినే గడ్డి ట్రాక్టర్లో మోకులు కట్టుకొని వెళ్తుండగా కరెంటు వైర్ తగిలి షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించడంతో వెంటనే అప్రమత్తమైన ట్రాక్టర్ డ్రైవర్ గడ్డి మొత్తాన్ని రోడ్డు మీదకు వదిలిపెట్టేసి ముందుకు ఆపాడు. స్థానికులు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా హుటాహుటిగా ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చా రు. ఫైర్ సిబ్బంది.వై వెంకటేశ్వర రావు ఎస్ ఎఫ్ ఓ, షేక్ మూనాఫ్ ఎల్ ఎఫ్, మిగతా సిబ్బంది పాల్గొని మంటల్ని అదు పులోకి తీసుకువచ్చారు. మూల పాలెం నుండి కాకుమాను గ్రామానికి వెళ్తున్న సమయంలో జరిగిందని తెలిపారు.

## రక్తాన్ని దానం చేయండి- జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్యం వారి సహకారంతో శుక్రవారం బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పులనేవి శ్రీనివాసరావు రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తారని, రక్తాన్ని దానం చేయండి మరొకరికి జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి, సేవాభావం కలిగి ఉండటం చాలా మంచి విషయం, బ్లడ్ డోనర్స్ ఆర్ లైఫ్ సేవర్స్ అని తెలియజేశారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుండి మానవతా విలువలు కలిగి ఎదుటివారికి సహాయం చేయగలిగే వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలని తెలిపారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకులు మొత్తం 60 మంది రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి వారి యొక్క సేవ భావాన్ని తెలిపారు. వీరితో పాటు ఎన్ సి సి క్యాడెట్స్ కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ దొప్పలపూడి రామ్మోహన్ రావు, గెల్లి దిలీప్ కుమార్, కరస్పాండెంట్ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ. హరిత, ఎన్సిసి అధికారిని ఓ. శ్రీదేవి, బిఎస్. నారాయణ బట్టు( డిస్ట్రిక్ట్ చైర్మన్ ) టి. ప్రసాద్ రెడ్డి( రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె )డాక్టర్ వి.వీర రాఘవయ్య ( డిస్టిక్ ట్రెజరర్ ) బ్లడ్ బ్యాంక్ సభ్యులు, ఎన్ సి సి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన సింగరకొండ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ 2024 ఎన్నికల మేనిఫెస్టో ను సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ జనం కోసం -జనం మధ్యకు - జన ప్రణాళిక అని రైతంగ వ్యవసాయ రుణాల రద్దు, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధర, గ్రామీణ పేదలకు సాగుభూమి, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు, కనీస వేతనం 26,000, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానం రద్దు వారందరినీ పర్మినెంట్, సహకార రంగాలలో ప్రోత్సాహం, ముస్లిం క్రిస్టియన్ మైనారిటీలు,ఆదివాసీలు, దళితులు, మహిళలుకు రక్షణ, సంక్షేమం, అభివృద్ధి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ, సామాజిక న్యాయం సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ పునరుద్ధరణకు 2024 మే 3న జరిగే ఎన్నికలలో బిజెపిని బిజెపితో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న పార్టీలను ఓడించండి అని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని సిపిఐ సిపిఎం కాంగ్రెస్ ఇండియా అలయన్స్ పార్టీలను గెలిపించాలని బాపట్ల జిల్లా ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. మొత్తం 90 అంశాలపై ఎన్నికల మేనిఫెస్టో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటిని అమలు చేస్తామని అధికారంలోకి రాకపోతే వాటిపై పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి పరిష్కారమ యేంతవ రకు కృషి చేస్తామన్నారు. సిపిఐ ఎన్నికల గుర్తు కంకి కొడవలి పై మీ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అఖండ మెజారిటీతో సిపిఐ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఇండియా కూటమి లో కాంగ్రెస్ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జేబి శ్రీధర్, మామిడి బత్తుల అశోక్, శ్రీనివాసరావు, మామిడి బత్తుల గని తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ సమక్షంలో నందిపాడు గ్రామ వాసులు చేరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ నివాసంలో వారి సమక్షంలో మద్దిపాడు మండలం నందిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మండవ ప్రతాప్ పోతుల శ్రీరామూర్తి, కాకి నాగేశ్వరావు, రంపతోటి వెంకటేష్, మేడికొండ ఏడుకొండలు, మెడికొండ సింగయ్య, కాకి చంటి, కొల్లా సుధీర్, కాకి విష్ణు, మండవ రవణమ్మ వైసీపీ నుండి టీడీపీలోకి చేరారు. వారికీ టిడిపి కండువా కప్పి నిజ కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షులు మండల జయంత్ బాబు, మండవ వెంకటస్వామి, కొర్రపాటి మాధవరావు, కొర్రపాటి మాధవరావు, మన్నే శేషయ్య, కోడూరి లక్ష్మి నారాయణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో రాష్ట్రం విధ్వంసం



- విశ్వసనీయత, నైతికత లేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి
- 'అరాచక పాలన అంతం
- కూటమి పంతం' పుస్తకం ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'అరాచక పాలన అంతం - కూటమి పంతం' పేరుతో 50 అంశాలతో ఎన్డీయే చార్జ్ షీట్ పుస్తకాన్ని ఒంగోలు పార్లమెంట్ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పాలూరి వేంకటేశ్వర రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శులు గంగవరపు పద్మావతి, దాయనేని ధర్మల ఆధ్వర్యంలో 'అరాచక పాలన అంతం - కూటమి పంతం' పేరుతో 50 అంశాలతో కూడిన ఎన్డీయే చార్జ్ షీట్ పుస్తకాన్ని పత్రికా ముఖంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విశ్వసనీయత, నైతికత లేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని అన్నారు. 2019 ఎన్నికల్లో నాటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి వాడిన 'ఒక్క ఛాన్స్' అనే పదం ప్రజలకు వందేళ్ల తరువాత కూడా మరిచిపోలేని అతి పెద్ద ప్రతికూల అనుభవం మిగిల్చిందని అన్నారు. ఐదేళ్ల జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లోనూ వెనుకబడ్డంతో పాటు బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అణగదొక్కబడ్డారని విమర్శించారు. ఐదేళ్ల ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలించిన తరువాత 2024 ఎన్నికల్లో 'మరొక్క ఛాన్స్' అనే మాట వింటుంటే ప్రజల వెన్నులో వణుకు పుడుతుందని నమ్మి ఒకసారి ఓటేస్తే రాష్ట్రం మూడు దశాబ్దాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిపోయిందని మరోసారి ఓటేస్తే రాష్ట్రం పరిస్థితి ఏమవుతుందో ఆలోచిస్తేనే సర్వత్ర వణికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మారణకాండకి అడ్డు అదుపు లేకుండా పోయిందని, ఎన్డీయే కూటమి అభ్యర్థులకి మద్దతు ఇచ్చి వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలని కోరారు. ఈ పత్రికా సమావేశ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పాలూరి వేంకటేశ్వర రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శులు గంగవరపు పద్మావతి, దాయనేని ధర్మ, మీడియా కో ఆర్డినేటర్ బెజవాడ మురళి, తదితరులు పాల్గొన్నారు.



## వైకాపాకి మా మద్దతు

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మా మద్దతు ఉంటుందని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిల్లా చెన్నయ్య తెలిపారు. శుక్రవారం ఒంగోలులోని హోటల్ సరోవర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిల్లా చెన్నయ్యతో పాటు యువ నేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ యాదాల అశోక్ బాబు, మాజీ కౌన్సిలర్ యాదాల రాజశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారికి బడుగు బలహీన వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డిని ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకట్రావు, ప్రకాశం జిల్లా జాయింట్ సెక్రెటరీ లింగంగుంట కార్తీక్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బత్తుల వెంకట్రావు, ఒంగోలు టౌన్ సెక్రటరీ సిహెచ్ గురవయ్య, మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం



మొదటి పేజీ తరువాయి బుద్ధి చెప్పాలని సూచించారు. సైకిల్ గుర్తుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ. సీతారామయ్య, వోబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కటారి సుధాకర్‌యాదవ్, 3వ మండల అధ్యక్షులు గుజ్జుల రంగనాథ్, సాయి కుమార్, సింగోటి రాజేష్ వర్మ, మిరియం కమల్ యాదవ్, మల్లిబాయిన మురళీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## 158 నామినేషన్లకు ఆమోదం

మొదటి పేజీ తరువాయి నామినేషన్లను ఆమోదించి 7 నామినేషన్లు తిరస్కరించారు. ఇందులో జాతీయ పార్టీకి చెందిన 2 నామినేషన్లు, రాష్ట్ర పార్టీకి చెందిన నామినేషన్లు 2, నమోదై గుర్తింపు పొందని పార్టీల నుంచి 5, ఇండిపెండెంట్లుగా 16 నామినేషన్లు ఉన్నాయి.

**అసెంబ్లీల పరిధిలో...**

ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని వైపాలెం, దర్శి, ఎస్ఎన్‌పాడు, ఒంగోలు, కొండపి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలలో ఒంగోలు అసెంబ్లీకి 34 మంది 61 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో 29ని ఆమోదించగా 5 నామినేషన్లు తిరస్కరించారు. వైపాలెం నుంచి 21 మంది 43 నామినేషన్లు వేయగా 18 ఆమోదం లభించగా 3 తిరస్కరణకు గురయ్యాయి. దర్శి నుంచి 22 మంది 43 సెట్లు దాఖలు చేయగా 11 ఆమోదం, 11 తిరస్కరించారు. ఎస్ఎన్‌పాడు నుంచి 17 మంది 35 సెట్లు దాఖలు చేశారు. వీటిలో 14 ఆమోదించగా 3 తిరస్కరించారు. కొండపి అసెంబ్లీ నుంచి 25 మంది 47 సెట్లు వేయగా అందులో 21 ఆమోదించి 4 తిరస్కరించారు. మార్కాపురం నుంచి 32 మంది 44 సెట్లు వేయగా 29 ఆమోదించగా 3 తిరస్కరణకు గురైనాయి. గిద్దలూరు నుంచి 28 మంది 42 సెట్లు దాఖలు చేశారు. ఇందులో 24 ఆమోదం 4 తిరస్కరణ. కనిగిరి నుంచి 27 మంది 39 నామినేషన్ల సెట్లు వేయగా 12 ఆమోదించగా 15 తిరస్కరణకు గురయ్యాయి.

ఇండిపెండెంట్లు అధికం

ఒంగోలు పార్లమెంట్, ఏడు నియోజకవర్గాలలో ఇండిపెండెంట్లు అధికంగా నామినేషన్లు దాఖలు చేశారు. జాతీయ పార్టీల నుంచి 15 నామినేషన్లు వేయగా, రాష్ట్ర పార్టీ నుంచి 16, నమోదైన గుర్తింపు పొందని పార్టీ నుంచి 48, స్వతంత్ర అభ్యర్థులుగా 79 మంది బరిలో ఉన్నారు. ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గుడువు ఉండటంతో ఎంత మంది ఎన్నికల బరిలో నిలుస్తారనేది త్వరలో స్పష్టం కానుంది.



పసుపుగళ్ళులో ఇంటింటా ప్రచారంలో గొట్టిపాటి భరత్
– ముండ్లమూరు, మేజర్‌న్యూస్

## శరీర బరువును సులువుగా తగ్గించే కలబంద

సహజంగా బరువు తగ్గించుకోవాలనుకుంటున్నారా? ఆరోగ్యకర ఆహార ప్రణాళిక, వ్యాయామాతో పాటూ, కలబంద రసంను కూడా క్రమంగా తీసుకోండి. ఎందుకంటే బరువు తగ్గించటంలో ఇది గొప్పగా పని చేస్తుంది. కానీ కలబందను ఎలా వాడితే మన శరీర బరువు తగ్గుతుంది అనే ప్రశ్న మీలో తలెత్తవచ్చు. దాని గురించి కింద తెలుపబడింది.

**ఫ్యాట్ కరిగిస్తుంది**

కలబంద జ్యూస్ లో ఫైటోస్టెరోల్స్, విసిరల్ ఫ్యాట్స్ అధికంగా ఉన్నాయి. శరీరంలోపల అవయవాల చుట్టు ఏర్పడే కొవ్వును కరిగించడంలో అలోవెర సహాయప డుతుంది. అందువల్ల అలోవెర జ్యూస్ బాడీ మాస్ ఇండెక్స్ ను నేచురల్ గా తగ్గిస్తుంది. కాబట్టి సాధ్యమైనంత వరకూ అలోవెర జ్యూస్ నురెగ్యులర్ డైట్‌లో చేర్చు కోవడం వల్ల స్లిమ్‌గా తయారవ్వొచ్చు.

**కొవ్వు కరిగిస్తుంది**

కలబంద లో ఉండే ఫైటోస్టెరోల్స్, విసిరల్ ఫ్యాట్స్ వంటివి మన శరీర అవయవాల చుట్టూ ఉండే కొవ్వు పదార్థాలను పూర్తిగా తగ్గించి వేస్తాయి. సన్నబడాలి అనుకునే వారు కలబంద రసాన్ని వారు పాటించే ఆరోగ్యకర ప్రణాళికలో చేర్చుకోవాలి. అంతేకాకుండా ఇది మన శరీరాన్ని ప్రమాణాల ప్రకారం నిర్వహించటంలో సహాయపడుతుంది.

**జీవక్రియను పెంచుతుంది**

కలబంద రసం లో ఉండే ఫైటో స్టెరాల్స్ అంతర్గతంగా జీవక్రియ రేటును రెట్టింపు చేస్తాయి. ఫలితంగా శరీరంలో ఉండే అదనపు కొవ్వు పదార్థాలు ఈ జీవక్రియలో వినియోగించబడతాయి. ఫలితంగా శరీర బరువు తగ్గించబడుతుంది. అందాన్ని మెరుగుపరిచే గుణాలను కలిగి ఉండే కలబంద, శరీర బరువు తగ్గించటంలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎలా మన ఆరోగ్య ప్రణాళికలో దీనిని చేర్చుకోవాలో కింద పేర్కొనబడింది.

**కలబంద + అల్లం**

అల్లం మన శరీర బరువు తగ్గించే అద్భుతమైన ఔషదంగా చెప్పవచ్చు. ఈ రకం బరువు తగ్గించే రెసిపీ కోసం గానూ ఒక చెంచా కలబంద రసం, ఒక చెంచా అల్లం మరయు ఒక కప్పు వేడి నీటిని తీసుకోవాలి. వీటిని తక్కువ మంట వద్ద కలిపి వేడి చేయాలి. ఇలా తయారు చేసిన మిశ్రమం అద్భుతంగా పని చేస్తుంది.


**FORMAT C-1**

(for Candidate to publish in Newspapers/TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Yeluri Sambasiva Rao**
Name of political party : **TELUGU DESAM**
(Independent candidates should write "Independent" here)
Name of Election : **Andhra Pradesh Legislative Assembly General Elections May 2024**
*Name of Constituency: **104-Parchur Assembly Constituency**

I **Yeluri Sambasiva Rao**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**A) Pending Criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Judicial Magistrate Court, Parchur | Charge Sheet not filed. | Investigation pending | Section 151 CRPC |
| 2. | Judicial Magistrate Court, Ongole | Charge Sheet not filed. | Investigation pending | Sections 341, 269, 270,290, 188 r/w 149 of I.P.C, Sec.32 of Police Act |
| 3. | Judicial Magistrate Court, Addanki | Charge Sheet not filed. | Investigation pending | Sec.143,188, 341, rw 148 IPC |
| 4. | Judicial Magistrate Court, Mangalagiri | Charge Sheet not filed. | Investigation pending | Sections143, 341, 188, 269, 270 r/w 149 of I.P.C |
| 5. | Judicial Magistrate Court, Parchur | Charge Sheet not filed. | Investigation pending | Sec.123(1) RPA, 1951, Sec.171-E R/W 120b, IPC Sec.155(2) Cr.P.C. |
| 6. | Judicial Magistrate Court, Addanki | Charge Sheet not filed. | Investigation pending | Sec.341, 353, 324, 427, 379, 506 r/w 34 I.P.C |

**B) Details about cases of conviction or criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 4. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 5. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 6. | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

## టీడీపీలో చేరిన మాజీసర్పంచ్ చిట్టిబోయిన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెందిన మాజీసర్పంచ్,మండల వైసీపీ సీనియర్ నాయకుడు చిట్టిబోయిన వెంకటేశ్వర్లు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. శుక్రవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చిట్టిబోయినకు పార్టీ కండువా వేసి సాదరస్వాగతం పలికి ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీకి మంచిమెజారిటీ సాధించడానికి సమన్వయంగా కృషిచేయాలని ప్రతిఒక్కరికీ తగినగుర్తింపు ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన చిట్టిబోయిన వెంకటేశ్వర్లు వెంట మాజీఎంపీపీ టి.పి.అల్లాంయ్యు,మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాల కొండయ్య, అంబవరం సర్పంచ్ కోడూరి కొండయ్య, నాయకులు బొబ్బూరి రమేష్, జి.వెంకటరామరాజు, తోడేటి గోపి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో రామరాజ్య పాలన స్థాపనకు సహకరించండి

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కృషి చేసి,రామరాజ్య పాలన స్థాపనకు సహకరించాలని మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. వేమూరు మండలంలోని అబ్బన గూడ వల్లి, తాడిగిరిపాడు, పెను మర్రు,పెదకోడిపర్రు,బలిజేపల్లి గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత అబ్బన గూడవల్లి లోని చర్చిలో ప్రార్థనలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి దేశం మొత్తం వేల్లూ నుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో పెకలించివేసినది ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అని ఆనందబాబు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మత ఘర్షణలు గానీ,రాజకీయ కక్షలు గాని లేకుండా పాలన చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.అటువంటి రాష్ట్రంలో నేడు దుర్మార్గమైనటువంటి పరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని మత్తులో ఉంచి,యువత జీవితాలతో ఆడుకుంటున్నటువంటి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన బాధ్యత



ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించి తెలియ చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా రాష్ట్రాన్ని బాగు చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు.తెలుగుదేశం పార్టీతో కలిసి వస్తున్న బిజెపి,జనసేన నాయకులతో కలిసి ఉమ్మడి అభ్యర్థుల మైన,ఎమ్మెల్యే గా నేను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ లను గెలిపించుకొని,ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మనందరం కంకణ బద్ధులై పనిచేయాలన్నారు. అప్పుల రాష్ట్రంలో యువతకు ప్రోత్సాహకాలు లేవని,రోడ్లన్నీ అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని,రాష్ట్రం మొత్తం డ్రగ్స్ తో నిండి ఉన్నదని ఆయన ఎద్దేవ చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు పలు రాయితీలతో కూడిన పథకాలు వర్తిస్తాయన్నారు.రైతులకు పెట్టుబడి స్వయంగా రూ 20వేలు,కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరకు విద్యా దీవెన,వసతి దీవెన పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.నేటి వరకు తుఫాన్ కు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించకపోవడం విచారకరమన్నారు.గూడవల్లి రైతులు కి అవసరమైన ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం రాగానే పూర్తి చేస్తామన్నారు.ప్రచార కార్యక్రమంలో జనసేన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్,మండల పార్టీ అధ్యక్షులు దండే వెంకట సుబ్బారావు, నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,అబ్బన గూడవల్లి మాజీ సర్పంచ్ కొండిశెట్టి వెంకట సుబ్బారావు, కొండిశెట్టి రామాంజనే యులు,బొందలపాటి మురళి, అల్లంశెట్టి భాగ్యలక్ష్మి, పాబిల రాజేష్,అరిగెల కోటేశ్వరరావు,తాడిగిరిపాడు మాజీ సర్పంచ్ కనపర్తి సంగీతరావు, పెనుమర్రు పసి,బండారు సూరిబాబు,కేసాని శివకృష్ణ, కోడిపర్రు,బలిజేపల్లి గ్రామాలలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## కందుల సమక్షంలో 10 కుటుంబాలు చేరిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమానుపల్లి గ్రామానికి చెందిన మురారి మరియదాస్, మురారి అల్లూరయ్య, మురారి చిట్టూ, మురారి నాసరయ్య, మంచా సుబ్బయ్య, మురారి రమణ, మంచా కొండయ్య, మురారి అనిల్, వెంకటలక్ష్మమ్మ, వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరిని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కారుమాను పల్లెలో ప్రచార రథంపై ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, వాణిజ్య విభాగం సభ్యులు పుచ్చనూతల గోపినాథ్ చౌదరి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ, తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య యాదవ్, ఈర్ల కాశయ్య ఐటీడీపీ అధ్యక్షులు దొండపాటి శ్యామ్, ఐ టిడిపి గ్రామ అధ్యక్షులు గణేష్, రాజరపు సుబ్బారావు,పెసల వెంకటేశ్వర్లు, బాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో విద్య



కర్లపాలెం, మేజర్‌న్యూస్:అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ఏ సి డి పి ఓ లక్ష్మీ పార్వతి అన్నారు.కర్లపాలెం మండలం యాజలి పంచాయతీ యాజలి అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుషన్ డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించడం వల్ల వారిలో మానసిక వికాసం మెరుగవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సౌజన్య అంగన్వాడీ కార్యకర్తలు మరియమ్మ ,రమాదేవి ,శివపార్వతి,రాజకుమారి ,వీరకుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాని ఇంటికి పంపేందుకు ప్రజలు సంసిద్ధం

దర్శి, మేజర్‌న్యూస్: వైకాపాను ఇంటికి ప్రజలు సిద్ధం అయ్యారని, జగన్‌పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని దర్శి ఎన్‌డిఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కురిచేడు మండలం, పడమర నాయుడు పాలెంగ్రామానికి చెందినవైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడి దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో తెలుగుదేశంలోకి చేరారు. ఆ గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాసులు, పోలేబోయిన ప్రభాకర్, రామారావు పోలబోయిన, మొగిలి శ్రీను, మొగిలి కొండలు, మొగిలి ప్రతాపు, గడ్డం వెంకట కృష్ణ, ఎస్.కె. ఇస్మాయిల్, నాగూర్ బాషా, లక్క చిన్న పెద్దయ్య, పెద్ద పెద్దయ్య, లక్క వెంకటేశ్వర్లు, వెంకట రాములు, కటారి పాపారావు, నిండాల బలరామయ్య, పోలుబోయిన బాల వెంకటేశ్వర్లు, కూరేటి అమరయ్య, పురేటి కొండలు, ఎస్కే



మహబూబ్, సుభాని, గడ్డం యోగేశ్వరరావు, పూలబోయిన శ్రీనివాసరావు, రామయ్య, కె.చిన్న వెంకటలింగారావు, వెంకట్రావు, ప్రసాద్, మొగిలి కొండలుతదితరులు చేరారు. కురిచేడు మండలం, మాజీ యంపిపి గడ్డం బాలయ్య, గడ్డం శ్రీను, మాజీ యంపిటిసి పోలయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

## బాపట్ల వాసి ముదిగొండ సీతారావమ్మ కు మాతృ వందనం పురస్కారం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ భవిష్యత్తు తరాల రచయిత్రులకు చక్కని బాట పరిచి, ఆదర్శంగా నిలిచిన 70 యేళ్లు పైబడిన రచయిత్రుల షష్టిపూర్తి కలాలకు మాతృ వందనం. ఈ ఏడాది పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాల యం, సితాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ఈ సంవత్సరానికి గాను ముదిగొండ సీతారావమ్మ ఎంపికైనారు. ఆ పురస్కారాన్ని అక్షరయాన్ బాపట్ల జిల్లా తరపున కవయిత్రి ప్రత్తిపాటి సుభాషిణి బాపట్ల లోని వారి స్వగృహంలో అందించడం జరిగినది.సీతారావమ్మ ఆరు దశాబ్దాల సాహితీ సేద్యం లో అనేక అవధానాల లో పృచ్ఛకురాలిగా ఉన్నారని, మూడు పదుల శతకాలను రచించారని అనేక పురస్కారాలు అందుకున్నారని సుభాషిణి కొనియాడారు. పురస్కార గ్రహీత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వా విద్యాలయం, సీతాస్ చారి టబుల్ ట్రస్ట్ వారికి, విచ్చేసిన సాహితీ మూర్తులకు కృత జ్ఞతలు తెలి



పారు.ఈ కార్యక్రమంలో ఫోరం ఫోరం బెటర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పి.సి.సాయి బాబు, సాహితీ వేత్త మల్లికార్జునరావు, ప్రముఖ కథా రచయిత్రి రాజేశ్వరి, డా.శ్రీనివాస్ పాల్గొని సీతారావమ్మ సాహితీ సేవలను కొని యాడారు,. పురస్కారం అందుకున్నం దుకు శుభాకాంక్షలు అందించారు. బాల కాత్యాయని, తేజస్వి, ఫణి ధూర్జటి పాల్గొన్నారు.

# స్వామి సమక్షంలో 10 కుటుంబాలు చేరిక

పొన్నలూరు, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రికగా ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నలూరు మండలంలోని భోగనపాడు పంచాయతీలో గురువారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో వైకాపా నుండి 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ పార్టీలో ప్రతి ఒక్కరికి సమచిత గౌరవం ఉంటుందని రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మూతంగి మల్లికార్జున, మాలియాద్రి నరేంద్ర, పద్మ, నాని, మధు, మాలకొండయ్య, వంగపాటి భానుచంద్రా, పిచ్చయ్యా వారికి సంబంధించిన ఐదు



కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరినట్టు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అనుమూరు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండల ప్రసాద్, బోయపాటి రమణారెడ్డి, బ్రహ్మయ్య, మహిళా అధ్యక్షురాలు మౌనిక, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్బాషా, బీసీ సెల్ అధ్యక్షులు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కుందన్ గోల్డ్ టెస్టింగ్ సెంటర్ ప్రారంభం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీనివాస్ దేవకర్, వేముల సంజయ్ రాజ్, రమేష్ దేవకర్ త్రిమూర్తులచే స్థాపించబడిన కుందన్ గోల్డ్ టెస్టింగ్ సెంటర్, అశోక్ బులియన్ రిఫైనరీ సెంటర్ బాపట్ల ఓల్డ్ షరాఫ్ బజార్. బంగారం, వెండి ఇతర ఇతర అన్ని రకాల లోహాలను అత్యంత ఆధునీకర పరికరాలతో పరీక్ష చేసి నాణ్యతను నిర్ధారించే ఏకైక పరీక్షా కేంద్రం మన బాపట్ల పట్టణంలో బాపట్ల జ్యువెలరీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేదురపర్తి లక్ష్మణాచారి చె శుక్రవారం ప్రారంభించబడింది.

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

- లలిత్ సాగర్ సమక్షంలో 10 కుటుంబాలు చేరిక



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపితోనే అభివృద్ధి సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారని దర్శి టిడిపి ఎమెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత్ సాగర్ అన్నారు. దర్శి మండలంలోని రాజంపల్లి గ్రామానికి చెందిన 10కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశంలోకి చేరారు. యం.పి.టి.సి వీరయ్య, కోటి రవీంద్ర, ఆలపాటి నరహరి, మంచాల జగన్, బాలచంద్రుడు, నరసింహారావు, డార్ల రాములు, ఉప్పుతల లక్ష్మయ్య, మంచపల్లి శ్రీను, మల్లెల ప్రసన్న చేరారు. ఫణిదపు వెంకటరామయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వజా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రెండు నామినేషన్లు తిరస్కరణ

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమురు నియోజకవర్గ అసెంబ్లీకి సంబంధించి నామినేషన్ పరిశీలనలో భాగంగా రెండు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు రిటర్నింగ్ అధికారి వసంతరాయుడు తెలియజేశారు. మొత్తం 24 నామినేషన్లు దాఖలు కాగా రెండు తిరస్కరించగా మిగిలిన 22 నామినేషన్ లలో 16 మంది అభ్యర్థులు ఉన్నారన్నారు. వీరిలో ఒకరు తన నామినేషన్ ఉపసంహరించుకోగా మొత్తం 15 మంది రంగంలో ఉన్నట్లు ఆర్వో తెలియజేశారు.

# ఇంటింటికి శంఖారావం విజయవంతం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో గత పది రోజుల క్రితం కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించిన ఇంటింటికి శంఖారావం ఎన్నికల ప్రచారం విజయవంతమైంది. టంగుటూరులోని అంబేద్కర్ నగర్, అరుంధతి నగర్, బుచ్చిరాజుపాలెం, సౌత్ బీసీ కాలనీ, వడ్డీ పాలెం, బ్రాహ్మణ బజార్, శివాలయం బజార్, చెల్లెమ్మ తోట, ట్రంకు రోడ్డు సెంటర్, శ్రీనివాస నగర్, వాణి నగర్, రైల్వే గేటు తూర్పు బజార్, బుడబుక్కల కాలనీ, వెంకటాయ పాలెం, యానాది సంఘం, బాపూజీ కాలనీ, రావివారి పాలెం తదితర ప్రాంతాలలో మండల టిడిపి ఆధ్వర్యం లో పది రోజులుగా మండల టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు సారథ్యంలో ఇంటింటికి శంఖారావం కార్యక్రమం నిర్వహించి టంగుటూరు పంచాయతీలోని ప్రతి ప్రాంతంలో మహిళలు నాయకులకు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాయకులు



గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి రానున్న ఎన్నికలలో టిడిపిని బలపరచాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి కొండేపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను గురించి, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలతో మండల టిడిపి అధ్యక్షుడు కే విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మమేకం కావడంతో గ్రామ ప్రజలలో నాయకులకు విశేష ఆదరణ కలిగి టంగుటూరులో టిడిపికి కంచుకోటని మరొకసారి రుజువైందని నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి శంఖారావం కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. శుక్రవారం రాత్రి టంగుటూరు పంచాయతీ పరిధిలోని రావివారిపాలెం గ్రామంలో జరిగిన ఇంటింటికి శంఖారావం కార్యక్రమం జరగటంతో టంగుటూరు పంచాయతీలో ఇంటింటికి శంఖారావం కార్యక్రమం విజయవంతమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, నాయకులు మక్కిన కోటేశ్వరరావు, కామని వెంకట్రావు, కుందేటి వెంకట్రావు, ఉమామహేశ్వరరావు, ఉన్నం వెంకటేశ్వ ర్లు, రావి బ్రహ్మయ్య, ధర్నాసి బ్రహ్మానందం, కసుకుర్తి భాస్కర్, జక్కుల శీను, మహిళ నాయకురాళ్లు మక్కిన పద్మ, తోకల భారతి, పలువురు నాయకులు, మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీకి చెందిన పలువురు టీడీపీలో చేరిక



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం లోని కుచ్చెళ్ళపాడు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నేతలు టిడిపిలో చేరారు.శుక్రవారం వేమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వారికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నక్కా ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో సాంబ శివరావు, రామారావు,శ్రీనివాసరావు, పెనుమూడి సాంబశివరావు, తాడికొండ మల్లికార్జునరావు, కంబలూరి శ్రీనివాసరావులున్నారు, వీరితోపాటు పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,జనసేన పార్టీ సమన్వయకర్త ఉసా రాజేష్, తులం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ అబ్జర్వర్‌కి సాదర స్వాగతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అయిన మయూర్ కె.మెహతా 112 గిద్దలూరు నియోజ కవర్గానికి రావడం జరిగినది. ముందుగా గిద్దలూరు రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి, సహాయ ఎన్నికల అధి కారి సిద్ధార్థ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయం సందర్శించి నామినేషన్ జరిగిన తీరును, ఎన్నికల కొరకు జరుగుతున్న ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకోవటం జరిగినది. అనంతరం సెయింట్ పాల్స నందు ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూం,నియోజకవర్గంలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 244, 245ను పరిశీలించి పలు సూచనలు ఇవ్వటం జరిగినది.

## నందిపాడులో బిఎన్ ఎన్నికల ప్రచారం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలం ఎన్నికల నందిపా డు గ్రామంలో ప్రచారంలో సంతనూతలపాడు నియోజక వర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కోడూరి లక్ష్మినారాయణ, క్లస్టర్ ఇంచార్జి పాటిబండ్ల అజయ్ బాబు, మన్నే శేసయ్య, కొర్రపాటి మాధవరావు, బొడంపూడి సత్యనారాయణ, మరెళ్ల సురేంద్ర, రంపతోటి వెంకటేష్, మండవ గోపి, దాసరి శ్రీను, మేడికొండ ఏడుకొండలు, రంపతోటి సుబ్బారావు, పాముల సాంబశివరావు, దార్ల రామారావు, దాసరి రమేష్, మండల నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పరిశీలనలో అన్నా రాంబాబు, జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ కలెక్టర్ కా ర్యాలయంలో శుక్రవారం జరిగిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో మార్కాపురం నియోజవర్గం వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జి ల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి పాల్గొ న్నారు.

# ఒక్కసారి అవకాశం కల్పించండి: ఆదిమూలపు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఒకసారి అవకాశం కల్పిస్తే కొండేపి నియోజకవర్గానికి అభివృద్ధి బాటలో నడిపిస్తానని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు కొండేపి నియోజవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు మండల పరిధిలోని జరుగుమల్లి కే బిట్రగుంట గ్రామాల్లో పల్లె పల్లెకు సురేష్ అన్న కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం మంత్రి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం హయాంలో మంచి జరిగి ఉంటేనే మే 13 తేదీన జరిగే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండేపి నియోజవర్గం తాను పోటీ చేస్తున్నానని అలాగే ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేస్తున్నట్టు, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి గ్రామాల్లో ఉన్న ప్రజలకు జగనన్న సంక్షేమ పథకాలు గురించి తెలియపరిచారు. ఆలోచించండి అవకాశం కల్పించండి మీతోనే ఉంటాం మీ గ్రామానికి అభివృద్ధికి



నడిపిస్తాం ఒక్క ఓటు వేయండి నియోజవర్గానికి ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతా అంటూ ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య గ్రామ వైసిపి నాయకులు కే.చెంచు రెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు పాల్గొన్నారు.

# పాలేటిపాడులో ఆదిమూలపు ఘన స్వాగతం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటి పాడు గ్రామంలో పల్లె పల్లెకు సురేష్ అన్న కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు కొండేపి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ప్రస్తుతం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సురేష్ బాబు హాజరయ్యారు. గ్రామంలో రావటంతో ప్రజలు పూలతో వర్షం కురిపించి హారతులు ఇచ్చి బొట్టుపెట్టి విజయం మీరే సాధిస్తారు అంటూ ఆ ప్రయత్నం మీ వెంట మేముంటాం అంటూ మహిళలు చెప్పడంతో మంత్రివర్యులకు ఆనందం కరంగా ఉందన్నారు. అయితే జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని మళ్లీ మన ప్రభుత్వం వచ్చే విధముగా గ్రామాల్లో ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసిమెలిసి పనిచేయాలని నేను కూడా మీతో పాటు ఉంటూ పని చేస్తానని మరోసారి మంత్రి గుర్తు చేశారు. పార్టీ గెలిపించుకోవడమే మన లక్షమని



కొండేపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జండా ఎగరవేయుటకు ఇప్పటినుంచి ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

# అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గం వైకాపా అభ్యర్థి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల గెలుపు కోసం 25వ వార్డు కౌన్సిలర్ చాటకొండ చంద్ర ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా వారు వార్డులో ప్రతి గడపగడపకు తిరిగి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబును ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను ఫ్యాను గుర్తుపై ప్రతి ఒక్కరు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అందాలంటే మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని వారు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామడుగు రమేష్,



తాళ్లపల్లి ప్రసాద్, రామడగు వెంకటేశ్వర్లు, పేసల జనార్ధన్, బిసా వాసు, కాళ్ళ ఆది, పానుగంటి మురళి, తాడువాయి నరసింహ, పాల్గొన్నారు.

## పార్వతికి ఘన నివాళులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి తెలుగుదేశం నాయకుడు ప్రముఖ న్యాయవాది వీరపనేని రంగా వదిన వీరపనేని పార్వతి మృతి చెందారు. ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి డాక్టర్ లలిత్ సాగర్ నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరప నేని రంగా, సోమేపల్లి శ్రీనివాసరావు, మేదరమెట్ల వెంకట్రావు, వీరపనేని బుచ్చి బాబు, బోడపాటి నారాయణ, రంగనా యకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్ డిటైలింగ్ సొల్యూషన్ టి గ్లోస్‌ను ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమగ్రమైన కార్ డిటైలింగ్ సొల్యూషన్ టి గ్లోస్‌ను టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఆవిష్కరిం చింది. తమ 'కస్టమర్-ఫస్ట్' ఫిలాసఫీకి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రైవేట్ లిమిటెడ్ శుక్రవారం తమ విప్లవాత్మక కార్ కేర్ బ్రాండ్, టి గ్లోస్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశంలోని కస్టమర్లలో అధిక నాణ్యత, విశ్వసనీయమైన కార్ డిటైలింగ్ సేవలకు వేగంగా పెరుగు తున్న డిమాండ్‌కు ప్రతిస్పందనగా, టికెఎం కార్ల సంరక్షణ పరిశ్రమను, టొయోటా వాహనాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన దాని సమగ్ర శ్రేణి పరిష్కారాలతో పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది. టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహ ర్ మాట్లాడుతూ టి గ్లోస్‌ను ఆవిష్క రించి నందుకు మేము సంతోషిస్తున్నా మ న్నారు. ఇది 'కస్టమర్-ఫస్ట్' ఫిలాసఫీ కి టొయోటా కిర్లోస్కర్ మోటర్ అచం చల మైన నిబద్ధతను నొక్కిచెప్పే వినూ త్న, పరిశ్రమలో మొదటి వెంచర్ అన్నారు. వన్-స్టాప్-షాప్ సొల్యూషన్, ఇది టొయోటా వాహనాల కోసం ప్రత్యేకంగా రూపొం దించబడిన వాహ నాల భద్రత మరియు నిర్వహణను నిర్ధారించడానికి చివరకు ఆహ్లాదకరమైన యాజమాన్య అనుభవాన్ని అందించ డానికి రూపొందిం చబడిందన్నారు.

# వ్యాపారులకు అండగా తెదేపా

## - 15వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో చిరు వ్యాపారులకు, దినసరి కూలీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డులో శుక్రవారం ఉదయం ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి వార్డులో ఇంటింటికి పర్యటించారు. బాలికల ఉన్నత పాఠశాల వద్ద చిరు వ్యాపారులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సంక్షేమం పేరుతో కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి ఎడమ చేతితో 100 లాగేస్తున్నాడు అన్నారు. వీధి వ్యాపారులకు వడ్డీ లేని రుణాల పేరుతో పదివేల రూపాయలను ఇస్తున్నారని అదే సమయంలో ఆశీలు పేరుతో 10,800 లాగేస్తున్నాడని తెలిపారు. చిరు వ్యాపారులు ఎక్కడైతే రోజువారి బండ్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారో అక్కడే వారికి లైసెన్సులు ఇప్పించి పోలీస్ వేధింపులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఏనాడు వ్యాపారులను ఇబ్బంది పెట్టిన సందర్భాలు లేవని దుకాణదారులకు అండగా ఉన్నామని గుర్తు చేశారు. అధికార వైకాపా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా చిరు వ్యాపార భవనాలు ఇష్టారీతిన ఖాళీ చేయించి వారి పొట్ట కొట్టారని ధ్వజమెత్తారు. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించామని చిరు వ్యాపారులకు, దినసరి కూలీలకు తెలుగుదేశం పార్టీ నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ నుండి గత ఐదేళ్లలో ఒక్క రూపాయి లబ్ధి చేకూరలేదన్నారు. ఈబీసీ చట్టంలో ఆర్యవైశ్యులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పేద ఆర్యవైశ్యులకు టిడిపి పాలనలో కేటాయించిన టిట్కో గృహాలు, రేషన్ కార్డులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే పేద ఆర్యవైశ్య విద్యార్థులకు విదేశీ విద్య అందించటానికి కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రకరకాల పన్నులతో వ్యాపారులను వైసీపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని, ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన వ్యాపార ప్రముఖులపై దాడులు హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తా పై గంజాయి కేసు బనాయించి జైల్లో పెట్టి సైకో ఆనందం పొందారని, నంద్యాల మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరువేది వెంకటసుబ్బయ్య ను కిరాతకంగా చంపిన రౌడీలు వైసిపి నేతల అండదండలతో దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తామని, అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారులను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండలంలో 50 కుటుంబాలు వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికలు కార్యక్రమానికి కొండేపి శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు రాఘవరెడ్డి, యువ నాయకులు దామచర్ల సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. వీరి సమక్షంలో పట్టణంలోని ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన పాకల, కలికివాయి, మూలగుంటపాడు



గ్రామాలకు చెందిన వైసిపి శ్రేణులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని తెలిసి భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానంతో పాటు తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఎంపీగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబంతో సింగరాయకొండ మండలానికి 30 సంవత్సరాల అనుభవం ఉందని ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని సందర్భంగా తెలియజేశారు. రానున్న రోజుల్లో ఇంకా పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇంకో రోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన జగన్ ప్రభుత్వం

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలకు తాగటానికి గుక్కెడు మంచి నీళ్లు లేవు, పంట పొలాలకు సాగు నీరు లేదని, అరకొరాగా పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవని జగన్ ప్రభుత్వం రైతులు, రైతు కూలీలను విస్మరించిందని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలంలోని చెరువుకొమ్ముపాలెం, పోతకమూరు, తూర్పు వీరాయపాలెం గ్రామాలలో కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఎక్కడ ఒక ప్రాజెక్ట్ కట్టగా పోగా 70 శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్ట్‌ను రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేశాడని, జగన్ పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మికి అపూర్వ స్వాగతం పలికారు. మండలం వీరాయపాలెం పోతకమురు చెరువుకోమ్ముపాలెం గ్రామాలలో ప్రజలు నీరాజనాలు పలికారు. పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికారు పూల జల్లులతో బాణసంచాలతో అపూర్వంగా వేలాదిమంది లక్ష్మికి మద్దతుగా కథం తొక్కారు. మన డాక్టర్ అమ్మ మా లక్ష్మక్క అంటూ సాధనంగా స్వాగతం చెప్పారు మిన్నంటే లాగా నినాదాలు చేశారు. గుమ్మడికాయలతో దిష్టి తీశారు. ఆ గ్రామాల్లో ప్రజల ఆదరణ చూసి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ మీ రుణం తీర్చుకుంటానని పేరు పేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



**డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ.....**

రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేవు పాలకు మద్దతు ధర లేదు నిత్యవసర ధరలు మాత్రం ఆకాశాన్ని అంటాయి మరి ఎందుకు వైసీపీకి ఓటేయాలి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రశ్నించారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిరప పంటకు కనీసం మద్దతు ధర కూడా ఈ ప్రభుత్వం అందించలేకపోతుందని తెలిపారు. రైతుకు పెట్టుబడి లక్షల అవుతుంటే కింటా ధర కేవలం 15000 మాత్రమే ఉంది అదేవిధంగా వడ్ల ధరలు 1500



లోపు మాత్రమే ఉన్నాయి మనం కొనాలంటే కొరివిలాగా అమ్మాలంటే అడవిలాగా నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం ఆకాశాన్ని చేరాయి. అమూల్ డైరీకి పాలను ధారాతత్వం చేసి కనీస మద్దతు ధర లేకుండా పాల రైతులనడ్డి విరిచారు. ఇలా ప్రజలకు అన్ని విధాలుగా నష్టం చేసిన ఈ వైసీపీ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేయాలని ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు. అందుకే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్రంలో మోడీ ఆధ్వర్యంలో ఏర్పడే ఎన్డీఏ ప్రభుత్వాని ప్రజలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకే ఈ ఆదరణ ముఖ్యంగా మహిళలు స్పందన చూస్తే అర్థమవుతుంది నేను దర్శి ప్రాంతానికి మన ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తాను అభివృద్ధి దర్శి నియోజకవర్గంగా మారుస్తాను గొట్టిపాటి వారసురాలుగా మీ ఇంటి బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ కుటుంబ బిడ్డగా మీ తోబుట్టుగా ఆదరించండి అభిమానించండి ఆశీర్వదించండి దీవించండి సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను నాతో పాటు పెద్దలు మాగుంటి శ్రీనివాసరెడ్డి ని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని విన్నవించుకుంటున్నాను ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, చెరువుకొమ్ముపాలెం, పోతకమూరు, తూర్పు వీరయపాలెం గ్రామాల టీడీపీ నాయకులు, మహిళలు మరియు నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# బొద్దుకూరపాడు, నాగంబొట్లపాలెం గ్రామ వాసులు టిడిపిలో చేరిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం లోని బొద్దికూరపాడు 20 మంది, నాగంబొట్లపాలెం గ్రామంలో మాజీ ఎంపిటిసి హేబెల్ రాజు, కోటి రెడ్డీ, కోటయ్య, శాసనసభ అభ్యర్థి డా.గొట్టిపాటి లక్ష్మి భర్త డా. కడియాల లలిత్



సాగర్, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సమక్షంలో పలువురు వై.యస్.ఆర్.సి.పిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పోలం రెడ్డి సూరా రెడ్డి, పి.సుబ్బా రెడ్డి, పి.రవాణా రెడ్డి, వీరనాగి రెడ్డీ, గుజ్జాల గోపాల్ రెడ్డి, జి.శివా రెడ్డి, చిన కోటి రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, ఇంఛార్జి గుమ్మడి సాయి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్లమెంట్ కార్య వర్గ సభ్యులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, ఎస్సి సెల్ అధ్యక్షులు ఆర్.పరిశుద్ధ రావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దీన్, పుట్టా నరసింహారావు, సీనియర్ నాయకులు కైపు రామ కోటిరెడ్డీ, పాశం సూరిబాబు, ఆర్.వెంకట్ రావు, డాక్టర్ చిన్నా, డానీ, వై.కాశి రెడ్డి, వై.అంజి రెడ్డీ, టి.డి.పి, జనసేన, బీజేపీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# మే 13న ఓటేద్దాం

**అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**జిల్లావ్యాప్తంగా ఓటు వినియోగంపై స్వీప్ విస్తృత అవగాహన**

**ఆర్డీవో కార్యాలయం బయట సైకత శిల్పాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే నెలలో జరిగే సాధారణ ఎన్నికలలో అర్హులందరూ ఓటు వేసేలా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ దిశగా ఒంగోలు నగరంలోని ఆర్.డి.ఓ కార్యాలయ ప్రాంగణం వెలుపల ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులందరూ ఓట హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు కూడా చురుకుగా ఓటింగ్‌లో పాల్గొనేలా వివిధ రూపాలలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. విజయవాడకు చెందిన అంతర్జాతీయ గుర్తింపు పొందిన సైకత శిల్పి బాలాజీ వరప్రసాద్ ఈ సైకత శిల్పాన్ని నిర్మించినట్లు తెలిపారు. దాదాపు 30 టన్నుల ఇసుకతో రెండు రోజులలో దీనిని నిర్మించిన బాలాజీ వరప్రసాద్ను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్ బి.రవి, జ్యోతి, ఆర్.డి.ఓ. జి.వి.సుబ్బారెడ్డి, ఇతర స్వీప్ అధికారులు, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మే 13న అర్హులందరూ ఓటు వేసేలా రూపొందించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. కాగా ఒంగోలు నగరంలోని ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ సైకత శిల్పం ఆ మార్గంలో వెళ్లేవారిని విశేషంగా ఆకట్టుకుంటున్నది. యువత ఆసక్తిగా సెల్ఫీలు దిగుతూ తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఉత్సాహం చూపుతున్నారు.

# వైసీపీ పాలనలో వ్యాపార రంగాలు కుదేలు





**వైసీపీ పాలనలో వ్యాపార రంగాలు కుదేలు**

**పట్టణ ఇంటింటి ప్రచారంలో ముత్తుముల అశోక్ రెడ్డి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపీ పాలనలో వ్యాపార రంగాలు కుదేలు అయ్యాయని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుండి అమ్మవారిశాల, పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించి వ్యాపార సముదాయాల యజమానులను కలుసుకొని టీడీపీ, జనసేన, బీజేపీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగు దేశం హయాంలో అన్నీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేయటం జరిగిందన్నారు.

అధికారంలోకి వచ్చిన వైసీపీ అన్నీ వర్గాలను నట్టేట ముంచిందని, వ్యాపార రంగాలపై దాడులు చేయించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అని ప్రజలంతా వైసీపీ చేస్తున్న అరాచకాలను గుర్తు ఉంచు కోవాలన్నారు. తాను స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు తనకు మద్దతుగా నిలిచి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలు అభ్యున్నతే గొట్టిపాటి లక్ష్యం

**విజనరీ లీడర్ చంద్రబాబు**

**పసుపుగళ్ళులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన గొట్టిపాటి భరత్**



ముండ్లమూరు మేజర్ న్యూస్ పేదల అభ్యున్నతే లక్ష్యం గా గొట్టిపాటి కుటుంబం పనిచేస్తుందని మా తాత గొట్టిపాటి హనుమంతరావు, నా తండ్రి నరసయ్య, బాబాయి రవికుమార్ ముండ్లమూరు మండల అభివృద్ధి కి కృషి చేసారని గ్రామాల లో ఎత్తి పోతల పధకాలు, సి. సి రోడ్లు, రోడ్లు, ఇళ్ళు నిర్మాణం లను చేసారని గొట్టిపాటి భరత్ అన్నారు. మండలం లోని పసుపుగల్లు, చింతల పూడి గ్రామాల లో తన సోదరి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యం. పి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి ని గెలిపించాలని ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ముండ్లమూరు మండలం లోని ప్రజలు తో మా కుటుంబానికి నలభై సంవత్సరాలు అనుబంధం ఉందని అన్నారు.చంద్రబాబు విజనరీ గల లీడర్ అని అభివృద్ధి ఆయన తోనే సాధ్యం అన్నారు. చంద్రబాబు ముందు చూపుతోనే ఐ. టి రంగం అభివృద్ధి చెందిందని అన్నారు. హైదరాబాద్ నగరం అంత అభివృద్ధి చెందింది అంటే డానికి కారణం చంద్రబాబు నేనని అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చి రెడ్డి, బీజ్జం సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనలోకి వైసిపి శ్రేణులు

**జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో పార్టీ తీర్థం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ నాయకులు మేళం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలోని వైసిపి నేతలు, కార్యకర్తలు జనసేనలోకి చేరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం జిల్లా పార్టీకార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలు సుమారు 15 కుటుంబాలు జనసేనలోకి చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఎన్డీయే కూటమి అభ్యర్థుల కు గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మేడ రమేష్ నాయుడు, టంగుటూరు మండలం, అధ్యక్షులు, కె.రాంబాబు, మర్రిపూడి మండలం, అధ్యక్షులు యం. చంద్రశేఖర్, ఎల్.చంద్రవాసు, డి.బాబ్జి, యం. రమేష్, టి. రవి, సి. శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వగ్గంపల్లిలో వైసీపీకి షాక్

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి వైసీపీ సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య యాదవ్ తో పాటు 12 మంది వైసీపీ కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో శుక్రవారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితోపాటు 12 మంది వైకాపా కార్యకర్తలు టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**- ఎన్నికల నిబంధనలను పక్కగా అమలు చేయాలి**

**- స్ట్రాంగ్ రూం భద్రత, చెక్ పోస్ట్‌లను తనిఖీ చేసిన జిల్లా పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని పోలీస్ అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమాన్ సూచించారు. సార్వత్రిక ఎన్నికలు-2024 దృష్ట్యా రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను ప్రకాశం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గం పోలీస్ అబ్జర్వర్ సందర్శించారు. అక్కడ భద్రత ఏర్పాట్లులను, సీసీ కెమెరాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద గార్డ్స్‌ను తనిఖీ చేసి తగిన సూచనలు, సలహాలు తెలియచేశారు. స్ట్రాంగ్ రూం భద్రత, నిర్వహణలో తీసుకున్న జాగ్రత్తలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు.

**చెక్ పోస్ట్ తనిఖీ...**

అనంతరం మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రోత్ సెంటర్ వద్ద ఉన్న చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసి, తనిఖీల విధానాన్ని, రికార్డులను పరిశీలించారు. చెక్ పోస్ట్‌ల వద్ద సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా చెక్ చేయాలని, చెక్పోస్టుల వద్ద 24 గంటల సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని దాని ప్రత్యక్ష ప్రసారం కంట్రోల్‌కు ఉండాలని తెలియచేసారు. అక్రమ మద్యం, నగదు ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు సరఫరా కాకుండా పటిష్టంగా నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సందేహాలున్నా, జిల్లా ప్రజలు లేదా ఎవరైనా, పోలీసు పరిశీలకులను కలిసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. శాంతి భద్రతలపై ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, తన ఫోన్ నెంబర్ 9281034495 కు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలపవచ్చన్నారు. పోలీస్ అబ్జర్వర్ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, సింగరాయకొండ సిఐ రంగనాథ్, జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, మద్దిపాడు ఎస్సై మహేష్, తదితరులు ఉన్నారు.



# కూటమి శక్తిని తట్టుకునే శక్తి ఏది లేదు: నందమూరి బాలకృష్ణ





- రాష్ట్రాన్ని నాశనం చేసిన వారినుంచి మనం కాపాడుకోవాలి
- ఎస్సీ,బీసీ, మైనార్టీలకు అండగా తెలుగుదేశంపార్టీ
- జగన్ గంజాయిలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారు
- అమరావతిని నాశనం చేసి రిషికొండను తూట్లు పొడిచారు
- స్వర్ణయుగం కావాలో..చీకటి రాజ్యం కావాలో తేల్చుకునే సమయం ఇది
- ఓటును విజ్ఞతతో భవిష్యత్తు కోసం వేయండి
- కందుకూరులో ఇంటూరిని, నెల్లూరులో వేమిరెడ్డి గెలిపించండి
- కందుకూరులో నా సినిమా రికార్డు ను నేనే బ్రేక్ చేశా
- స్వర్ణాంధ్ర సాకార యత్రలో నందమూరి బాలకృష్ణ
- తెట్టు నుంచి గుడ్లూరు వరకు బాలయ్యకు జననీరాజనం.. ఘన స్వాగతం

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఆత్మభిమానంతో మనమందరం ఒక్కటై రాష్ట్రాన్ని నాశనం చేసిన వాడి నుంచి కాపాడుకోవాలని.. కూటమి శక్తిని తట్టుకునే శక్తి ఎవరికి లేదని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. శు క్రవారం గుడ్లూరులో స్వర్ణాంధ్ర సాకారయాత్ర నిర్వహించారు. కావలికి హెలికాప్టర్‌లో వచ్చిన బాలకృష్ణకు టిడిపినాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి భారీ ర్యాలీగా తెట్టు బ్రిడ్జినుంచి గుడ్లూరు వరకు యాత్ర జరిగింది. గుడ్లూరు హెడ్‌క్వార్టర్‌లో జరిగిన కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను రాష్ట్రంగా అనుకోవడం లేదని రాజ్యంగా భావించి ప్రజలను



ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రజలు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారని అభివృద్ధి మచ్చుకునకు కూడా కనిపించని పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికే రాజధాని అమరావతిని నాశనం చేసి వైజాగ్ రిషికొండను తూట్లు పొడిచారన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి తరమి ఆత్మగౌరవంతోకూడిన ప్రభుత్వం ఏర్పాటు నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని బాలకృష్ణపేర్కొన్నారు. ఎస్సీవర్గీకరణ గతంలో చేసింది టిడిపి అని రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణ జరుగుతుందన్నారు. రిజర్వేషన్లను పెంచిన ఘనత టిడిపికిదక్కుతుం దన్నారు. ఎస్సీలకు 2 ఎకరాల ఇవ్వడంతోపాటు కార్పోరేషన్ ద్వారా రుణాలు వారి హక్కులను కాపాడటం జరుగుతుందన్నారు. బీసీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కు దక్కుతుందని బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, సంక్షేమాన్ని అమలు చేయడంతోపాటు మైనార్టీలకు అండగా ఉండి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ప్రయోజనం కలిస్తామన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో కార్పొరేషన్ల ద్వారా 70 వేల కోట్ల ప్రయోజనాలు అందించడం జరిగిందన్నారు.

**గంజాయిలో రాష్ట్రం మొదటి స్థానంలోకి వెళ్లింది....**

యువతకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో వారు వలసలు వెళ్లడం, పరిశ్రమలు లేకపోవడంతో అభివృద్ధి కనిపించడం లేదని బాలకృష్ణ అన్నారు. విద్య, వైద్యం అందించకుండా యువతకు, రైతులకు మంచిచేయకుండా జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. మన భూమిపై జగన్ బొమ్మ వేసుకొని మన భూమిపుఐ అతనే అప్పులు తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో ఇండోసోల్ ప్రాజెక్టును ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డి అల్లుడికి కట్టబెట్టి భూములు కాజేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు తీసేసి కనిగిరి నుంచి అక్కడ చెల్లని వ్యక్తిని ఇక్కడకు తెచ్చారు కనిగిరిలో ఆ యాదవ్‌చేసిన పనులు ప్రజలకు తెలుసు.ఇసుక, మట్టి అంటే ఆ ప్రాంతంలో అతని పేరే చెబుతారని బాలకృష్ణ ఎద్దేవ చేశారు. చీకటి రాజ్యం పోయి స్వర్ణయుగం తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు. ఇప్పటికే పన్నులు, చార్జీల రూపంలో ప్రజలను నష్టపరచిన ఈ ప్రభుత్వాన్ని సాగనంపి ఆత్మగౌరవంతో మనమే రాష్ట్రాన్ని కాపాడుకోవాలని చంద్రబాబునాయుడు



విజన్‌ను సాకారం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కందుకూరులో టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

**నా రికార్డు నేనే బ్రేక్ చేశా.....**

కందుకూరు అంటే నాకు గుర్తుకొచ్చేది నరసింహనాయుడు సినిమా అంటు బాలకృష్ణ కందుకూరు ప్రాంతాన్ని గుర్తు చేయగానే పార్టీ వర్గీయులు, అభిమానులు కేరింతలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది.. నరసింహనాయుడు 100 రోజులతో రికార్డు కొట్టిందని అయితే అఖండ సినిమాతో నా రికార్డును నేనే బ్రేక్ చేశానన్నారు. నందమూరి బాలకృష్ణకు గుడ్లూరులో ఘన స్వాగతం లభించింది. బాలకృష్ణ గుడ్లూరుకు వస్తున్నారనే సమాచారంతో తెట్టు వద్దకు భారీగా అభిమానులు, టిడిపి వర్గీయులు చేరుకున్నారు. అక్కడ నుంచి ఆయన భారీ ర్యాలీతో గుడ్లూరుకు చేరుకున్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో మాజీ ఎంపీటీసీ అడ్డగడ్డ చేరిక

- ఆయనతో పాటు 50 కుటుంబాలు చేరిక
- మార్టూరు, వలపర్ల నుంచి చేరికలు
- తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి
- రాష్ట్ర భవిష్యత్తుకు ఎన్నికలే గీటురాయి
- రాష్ట్రం విలువైన సమయాన్ని కోల్పోయింది
- జగన్ నిర్వాకం వల్ల రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ
- పర్చూరు ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: అడుసుమల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు అడ్డగడ్డ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు 50 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఎమ్మెల్యే ఏలూరి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మార్టూరు వలపర్ల గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగనున్న ఎన్నికలు ఒక వ్యక్తి గెలుపు ఓటములకు సంబంధించినవి కావని రాష్ట్ర భవిష్యత్తుకు రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించినవి అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు ఈ ఎన్నికలే గీటురాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అఖండ మెజారిటీతో విజయం సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఎన్నికల్లో విజయం చరిత్ర చరిత్ర సృష్టించాలన్నారు. అన్నదాతలకు సాగునీరు ఇవ్వలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తును చాలా విలువైన సమయాన్ని వైసిపి ప్రభుత్వం కాల రాసిందన్నారు. రాజధాని లేక.. సరైన ప్రణాళిక ముందు చూపు అనుభవం లేని జగన్ పాలనలో కంపెనీలన్నీ పక్కదారిపట్టాయన్నారు.జగన్ నిర్వాకం వల్ల రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ ఉందన్నారు. రాజధాని ఉన్నట్లయితే కంపెనీలు వచ్చేవని పిల్లలు భవిష్యత్తుకు బంగారు బాటలో పడేవన్నారు. సరైన ప్రణాళికలు ముందు చూపు లేక సాగుకు నీరు లేకుండా చేశారన్నారు. ప్రాజెక్టులను పట్టించుకున్న దాఖలాలు లేవని కనీసం గేట్లకి గ్రీజు పెట్టలేని ప్రభుత్వ పాలను సాగిందన్నారు. రాష్ట్రం అని రంగాలలో అభివృద్ధి చెందాలంటే బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు.

అడుసుమల్లి గ్రామం....

అడుసుమల్లి మాజీ ఎంపీటీసీ అడ్డగడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంగులూరి శ్రీనివాసరావు, గొల్లపూడి సుబ్బారావు, నర్రా దశరథరామయ్య, కట్ట మాణిక్యరావు, నంబూరి గురుప్రసాద్, కొంగర శ్రీరామమూర్తి, మువ్వా కృష్ణారావు, నాయుడు అంకమ్మ చౌదరి, పొట్లదుత్తి శ్రీనివాసరావు, దుడ్డు కమలాకరావు, కుంచాపు నరసయ్య, రేగులగడ్డ మోజెస్, రేగులగడ్డ చింపిరయ్య, కలతోటి రవి, కట్ట శశికిరణ్, దేటా జయప్రకాష్, రావి నాగేశ్వరరావు, చెన్నుపల్లి భావినారాయణ, మోతుకూరి వేణుగోపాలరావు, చెన్నుపల్లి శ్రీనివాసరావు, మురుకట్ల సత్యనారాయణ, కొంగర సుబ్బారావు, చెలంచర్ల శ్రీనివాసరావు,పొట్లదుత్తి శ్రీనివాసరావు, గండు సాంబశివరావు, అడ్డగడ కోటేశ్వరరావు, జంపని బ్రహ్మయ్య, అడ్డగడ పృథ్వీరాజ్, కలతోటి దేవసహాయం, కుంచపు ఐజాగ్, అడ్డగడ సాంబశివరావు, అడ్డగడ చంద్రశేఖర్,కొంర్రు చైతన్య, మురుకొండ సుబ్రహ్మణ్యం, బెబినేని బుల్లయ్య చౌదరి, పంగులూరి లక్ష్మీనారాయణ, పంగులూరి శ్రీనివారవు, కొంగర రమేష్, నాయుడు వెంకటేశ్వర్లు నాయుడు రమేష్, వేమవరపు సుందరరావు, మూడవత్ మల్లేశ్వర నాయక్‌లు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

మార్టూరు గ్రామం....

ముక్తిపాటి మణికంఠ, అద్దేటి దుర్గ, ముక్తిపాటి అంకమ్మరావు, అద్దేటి గోపి, పేరుస్వాముల రవి కిరణ్ , పేరుస్వాముల హరిబాబు, ముక్తిపాటి సాయిబాబు, బొగ్గవరపు కార్తీక్ వంశీ, నాగాండ్ల చంద్రం, ముక్తిపాటి శ్రీకాంత్.

వలపర్ల గ్రామం....

పిల్లలమర్రి అరేంద్ర, సోముల లక్ష్మీనారాయణ, బిట్ర సురేష్, పిల్లలమర్రి చంద్రయ్య, పిల్లలమర్రి వెంకటేష్ , మహంకాళి రామకోటేశ్వరరావు, బండారు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి శ్రీనివాస్, అక్కల శ్రీనివాసరావు, గంజి మల్లికార్జున, గంజి రామాంజనేయులు, అందె శ్రీనివాసరావు, అంద కోటిరత్నం, అందే వెంకటపుల్లయ్య.

## 40 కుటుంబాలు టిడిపిలో చేరిక





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొలుకుల గ్రామ పంచాయతీ చెన్నారాయునిపల్లికి చెందిన 15 కుటుంబాలు, గంజి వారిపల్లి పంచాయతీ గాంధీనగర్, శాంతి నగర్, బాయి పెంట గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు మొత్తం 40 వైసీపీ కుటుంబాలు యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఎరిక్షన్ బాబు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో రజనీకాంత్ చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం, నేకునాంబాద్ గ్రామానికి చెందిన నియోజకవర్గ వైసిపి కో కన్వీనర్ తిప్పిశెట్టి రజనీకాంత్ 20 కుటుంబాలతో సహ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా



ఆహ్వానిం చారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు తథ్యమని, వారికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన తిప్పిశెట్టి శ్రీనివాసులు, తిప్పిశెట్టి రాధామోహన్, మాజీ విద్యా కమిటీ చైర్మన్లు అర్లగడ్డ సురేష్, అర్లగడ్డ చిన్న ప్రసాద్, మహమ్మద్ హుసేన్, షేక్ నాయబ్ రసూల్, మారబత్తుల సుబ్రహ్మణ్యం, అర్లగడ్డ రవి కుమార్, మల్లెల వాసు, అర్లగడ్డ ప్రవీణ్ బాబు, బండి పాండురంగయ్య, ఖాసిం వలి, కటికల దాసు, పాల్గొన్నారు.

## 45 కుటుంబాలు వైసీపీలో చేరిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరామ పురం నుండి ఎస్సీ మాదిగ పల్లెకి చెందిన 10 కుటుంబాలు అనపర్తి బ్రహ్మయ్య, అనుపర్తి మోషే, యారజని యేసుబాబు, తేళ్ళ ఎలీషా, ముప్పవరపు పేరయ్య, అనుపర్తి ఆదెయ్య, యారజని చిన్నదేవదాసు, తెలుగుదేశం పార్టీ నుండి వైస్సార్ పార్టీలో చేరారు. తాళ్లూరు నుండి మేడగం చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు సంగు నాగార్జున రెడ్డి, యరం రాజశేఖర్ రెడ్డి, కాటం వెంకట రెడ్డి, చెరుకుపల్లి నరసింహ, తెలుగుదేశం పార్టీ నుంచి వైస్సార్సీపీ పార్టీలోకి చేరారు. రాజానగరం నుంచి మాజీ ఎంపీటీసీ కి.శే. మారం వెంకట సుబ్బారెడ్డి కుటుంబా సభ్యులు మారం నాగిరెడ్డి, మారం నాగార్జున రెడ్డి వారి వర్గీయలు తెలుగుదేశం పార్టీ నుంచి వైస్సార్సీపీ పార్టీలోకి చేరడం జరిగింది. రాజానగరంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మూడు గ్రామాలకి చెందిన తెలుగుదేశం పార్టీ 45 కుటుంబాలు నాయకులు వైస్సార్సీపీ పార్టీలోకి ఆహ్వానించారు.



## అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలి

### - ముస్లిం మైనారిటీ నాయకులు ప్రచారం

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మార్కాపురం పట్టణ మున్సిపల్ పరిధిలోని 12,13, వార్డలలో మన పట్టణ వైఎస్ఆర్సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు పర్యటించి మార్కాపురం వైఎస్ఆర్సీపీ ఇరువురు అభ్యర్థులను ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డ్ ముస్లిం ప్రజలను మరియు వార్డ్ ప్రజలను కొరటం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మొఘల్ షంశీర్ అలీ బేగ్, వార్డెన్ నజీర్ ప్రముఖ డాక్టర్ మగ్బుల్ బాషా, పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, సయ్యద్ గౌస్ మొహిద్దీన్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ముహమ్మద్ ఉస్మాన్, 12వ వార్డ్ కౌన్సిలర్ షేక్ షక్షావలి, కరీం బాషా,





13 వార్డ్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు సయ్యద్ ఖలీల్, ఈద్గా కమిటీ చైర్మన్ షేక్ బిలాల్, 14వ వార్డ్ అధ్యక్షులు షేక్ కరిముల్ల, సిఎం ఖాసిం, చాంద్ బాషా, జాఫర్, గఫూర్, రమణ, రఫీ, సోషల్ మీడియా రఫీ, షేక్ మహబూబ్ బాషా, ఎం.రామిరెడ్డి, బాబాజీ,14 వార్డ్ బాషా తదితరులు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి ఇరువురు అభ్యర్థులను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎంగా జగన్ ఉండాలి

### - ఎన్నికల ప్రచారంలో అన్నా కోడలు అన్నా అనూష





పొదిలి,మేజర్‌న్యూస్:సంక్షేమ పథకలు కొనసాగాలంటే సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉండాలని అన్నా రాంబాబు కోడలు అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా అన్నారు.మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం మండలంలోని రాజుపాలెం గ్రామంలో అన్నా అనూష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు,మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, ఏడుకొండలు, నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం, తాతా లక్ష్మి సింధూరి,తాతా హరిత, తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ, దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి,దేవిరెడ్డి రమాంజనేయులు, వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ,ఎం శ్రావణి, పుష్ప, ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న, పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపుదాం

### - ప్రజలు సంతోషంగా ఉండాలంటే టిడిపి అధికారంలోకి రావాలి - కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్‌రెడ్డి





పొదిలి,మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపుదామని కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని కంబాలపాడు గ్రామంలో టిడిపి రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,ఆవులూరి కోట్వేరరావు,ఆవులూరి కోటప్పనాయుడుల ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సంధర్భంగా కందుల విగ్నేష్‌రెడ్డి ఇంటింటికి తిరిగి వైకాపా అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేత విధానాలు,మోసాల గురించి ప్రజలకు వివరించారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో అభవృద్ధి జరిగిందని గుర్తు చేశారు. వైకాపా 5 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి సూన్యమని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ అని దుయ్యబట్టారు.రానున్న ఎన్నికల్లో ఎంపిగా మాగుంట శ్రీనివాసరెడ్డినెమ్మెల్యేగా కందుల నారాయరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన విగ్నేష్‌రెడ్డికి ఆవులూరి యలమందపూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సతకరించారు.మహిళలు అడుగడుగునా తిలకందిద్ది హారతులు పట్టారు. కార్యక్రమంలో రవికుమార్,విజయభాస్కర్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను,మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్,మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు(ఎంపి), మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,షేక్ మౌలాలీ, జవ్వాజ వెంకటేశ్వర్లు,పోలదాసు బ్రహ్మయ్య,జవవజ సుదాకర్,జవ్వజి శ్రీనివాసుల, దొండపాటి చంద్రరడ్డి,యజమన చ్నకశవుల,తలగన రమయ్య, గుడిపాట నగయ్యవీఇకుంట అల్లామదార్,గుడి పాటి రవ,బాబు,వరికూటి అశోక్ తదతరలు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి

### - ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

### - ఎన్నికల ప్రచారంలో నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం గిద్దలూరు టౌన్ 7వ వార్డులోని బిలాల్ మజీద్, మోహన్ రెడ్డి నగర్, 8వ వార్డులోని యాదవ్ బజార్, స్టేషన్ రోడ్ బజార్‌లలో జరిగిన ప్రచార కార్యక్రమంలో గిద్దలూరు వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఆయా బజార్లలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని గిద్దలూరు అభ్యర్థి నాగార్జున ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ప్రతి గడపకూ వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని కోరారు.ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు అది చేస్తా... ఇది చేస్తా.. అని తప్పుడు హామీలు ఇస్తున్నాడని దుయ్యబట్టారు, అధికారం లో ఉండగా ప్రజలను పట్టించుకోని చంద్రబాబుకు ఇప్పుడు ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు టౌన్, మండలానికి చెందిన వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యవారిపల్లిలో వెలగని వీధి దీపాలు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలోని మెయిన్ బజారు వీధిదీపాలు గత పదిహేను రోజుల నుంచి వెలగడంలేదు. రాత్రులందు ఆ ప్రాంతంలో వెళ్లాలంటే కమ్ము చీకట్లో విషసర్పాలు కాటు వేస్తాయని ఆ ప్రాంత వాసులు భయాందోళనకు గురి అవుతున్నారు. మర్మమత్తులకు గురైన వీధి దీపాలను బాగు చేయాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వీధి దీపాలు వెలిగించేలా చూడాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.



## దొడ్డాను సన్మానించిన మాగుంట

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా 42 ఏళ్లగా పార్టీని కనిపెట్టుకొని ఉన్న దొడ్డ వెంకట్ సుబ్బారెడ్డి ఒక ఉదాహరణ అని ఎంపీ తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి అమరావతి గ్రౌండ్లో వెలిగండ్ల మండలం జాల్లపాలెం గ్రామానికి చెందిన దొడ్డ వెంకట సుబ్బారెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982లో స్థాపించినప్పటి నుండి అనేక పదవులు పొందుతూ తెలుగుదేశం పార్టీ కోసంఅహర్నిశలు కష్టపడి పార్టీనే నమ్ముకున్న గొప్ప వ్యక్తి దొడ్డ



వెంకటసుబ్బారెడ్డి అని వారు కొనియాడారు. దొడ్డ వెంకట సుబ్బారెడ్డిని సన్మానించిన వారిలో టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, గోన ప్రతాప్, షేక్ షరీఫ్, బేరి పుల్లారెడ్డి, గోన వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# సైకో పరిపాలనకు రోజులు దగ్గరపడ్డాయి: ఎమ్మెల్యే స్వామి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రజలకు మాయమాటలు చెప్పి ఇది చేస్తున్న అది చేస్తానని ప్రజలకు మోసం చేసి అధికారం వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసిన సైకో పరిపాలనకు ఇంక రోజు దగ్గరపడ్డాయని కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి దువ్వబట్టారు. అయితే శుక్రవారం మండల పరిధిలోని నందనవనం కే బిట్రగుంట దావ గూడూరు చింతలపాలెం జరుగుమల్లి పంగులూరువారిపాలెం, వావిలేటిపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంకు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్ర బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలసి బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ ఇంకా అయిపోయినది ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరపడ్డాయి తరిమికొట్టేద్దాం రండి కదలిరండి సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి మళ్లీ 2024లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటూ స్వామి ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఈ ప్రచారం ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో వెళ్ళగా మహిళలు ఎమ్మెల్యే స్వామికి హారతులు బొట్లు పెట్టి పూలతో పూల వర్షం కురిపించారు 2014 కొండేపి నియోజకవర్గం కొండేపి నియోజకవర్గం అభివృద్ధి జరిగింది తప్ప ఈ సైకో పరిపాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆయన ప్రభుత్వాన్ని దువ్వబడ్డారు అయితే మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్యమెక్కిన సైకో పరిపాలనకు తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు అయితే చంద్రన్న చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఒక వరమని మరోసారి గుర్తు చేశారు కావున చంద్రన్న హయాంలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి ప్రజల ఆలోచించి చంద్రన్నకు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు చంద్రన్న ప్రభుత్వం రాగానే ఆగిపోయిన అన్న క్యాంటీన్ కూడా మళ్లీ ప్రారంభిస్తారని అదేరా పడవలసనం లేదన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలు విసుగతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని స్వామి కార్యకర్తలకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమం రాగా మాగుంట దామచర్ల కుటుంబాలు ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తారని మీ సందర్భంగా గుర్తు చేశారు రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి జరగాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాల్సిందని దానికోసం ప్రతి ఒక్కరు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఎన్నికల మీపవిత్రమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, పి.పెదబాబు, బెల్లం సత్యనారాయణ, బాలకోటయ్య, పాతూరి కోటేశ్వరరావు, బి.శివాజీ. ఎన్.సోమయ్య, డి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్వామి సమక్షంలో 25 కుటుంబాలు చేరిక

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావగూడూరు గ్రామంలో వైసీపీ చెందిన 25 కుటుంబాలు కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ ఈ గ్రామంలో ఈ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అధిక సంఖ్యలో పార్టీలో చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రజలు విసిగి చెందిన సైకో పరిపాలన మాకొద్దు అంటూ చంద్రన్న ప్రభుత్వమే కోసం ప్రజలు వెయ్యి కళ్ళతో ప్రజలు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మరోసారి గుర్తు చేశారు. మే 13 తేదీన జరిగే ఎన్నికల్లో మాగుంట శ్రీనివాస్ రెడ్డికి ఎంపీ అభ్యర్థి అదే విధంగా కొండేపి టిడిపి అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత గ్రామాల్లో ఉన్న ప్రజలపై ఉందని మరోసారి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, దావగూడూరు మాజీ సర్పంచ్ చదలవాడ బ్రహ్మేంద్రం పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చట్టుమడుగు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు గంధం ఏలియాజర్, గంధం మోజస్ వైసీపీ నుండి టీడీపీలో చేరారు. శుక్రవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు బద్దిపూడి మార్కు నేతృతంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి మెజారిటీ సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు టిడిపిలో తగిన గుర్తింపు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), బద్దిపూడి మార్కు, గుంటుపల్లి శ్రీనివాసులు, మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

### - డిఎస్పీ రామరాజు

కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కనిగిరి డిఎస్పీ ఆర్ రామరాజు అన్నారు. పట్టణంలోని చర్చి సెంటర్లో మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కును సజావుగా వినియోగించుకునేందుకు ప్రజలకు ఆత్మ రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఒంగోలు స్వాట్ టీమ్ విన్యాసాలను ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా డిఎస్పీ రామరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ డి.వెంకటేశ్వరావు, కనిగిరి, హెచ్ఎమ్ పాడు ఎస్సైలు టి.త్యాగరాజు, శివ నాగరాజు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పార్క్ సమీపంలో గత రెండు రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ తీవ్రమైన ఎండల్లో స్పృహ కోల్పోయి



అల్లాడుతున్న వ్యక్తిని అటు వైపుగా వెళ్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుక్రవారం గమనించాడు. వెంటనే మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మానవ దృక్పథంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చైర్మన్ వెంట పిచ్చిరెడ్డి నరసారెడ్డి ఉన్నారు.

## టిడిపి హయాంలోనే దర్శి అభివృద్ధి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి టిడిపి హయాంలో నే జరిగిందని, అది జగ మెరిగిన సత్యం అని దర్శి ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పాపిరెడ్డిపాలెం, బోట్లపాలెం గ్రామాలలో కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష్మీ తో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ బోట్లపాలెం గ్రామంలో అభివృద్ధి చెందింది అంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే అందుకు నిదర్శనం పోతకమూరు. బొట్లపాలెం బ్రిడ్జి నిర్మించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. తిరిగి మళ్లీ అభివృద్ధి చెందేది తెలుగుదేశం పార్టీలోనే అని అన్నారు. అభిమానించండి... ఆశీర్వదించండి దీవించండి... సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను నాతో పాటు పెద్దలు మాగుంటి శ్రీనివాసరెడ్డి ని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని విన్నవించుకుంటున్నాను మీ ఆడబిడ్డగా మీ రుణం తీర్చుకుంటాను. ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి పాలెం మరియు బొట్లపాలెం గ్రామాల టీడీపీ నాయకులు, మహిళలు మరియు నియోజకవర్గం లోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సామజిక న్యాయం టిడిపితోనే

### - గొట్టిపాటి లక్ష్మికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

దర్శి, మేజర్‌న్యూస్: సామజిక న్యాయం టిడిపితోనే సాధ్యం అని, బడుగు బలహీన వర్గాల, ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని దర్శి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పాపిరెడ్డి పాలెం, సంగం గ్రామాలలో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ జగన్ చెల్లెలు షర్మిల, సునీతకు న్యాయం చేయని జగన్ రాష్ట్రంలో మహిళకు ఏమి న్యాయం చేస్తారని అన్నారు. అభిమానించండి, ఆశీర్వదించండి, దీవించండి సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను నాతో పాటు పెద్దలు మాగుంటి శ్రీనివాసరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని విన్నవించుకుంటున్నాను మీ ఆడబిడ్డగా మీ రుణం తీర్చుకుంటాను. ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి పాలెం మరియు సంగం టీడీపీ నాయకులు, మహిళలు మరియు నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## 28న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన

### - బహిరంగ సభ ప్రదేశాన్ని పరిశీలించిన తలశిల - బుర్రా

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికలలో భాగంగా 28వ తారీఖున కందుకూరు విచ్చేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం కందుకూరు వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఏఎంసి వద్ద హెలీప్యాడ్ ప్రాంతాన్ని, కందుకూరు ఏరియా హాస్పిటల్ సర్కిల్ వద్ద బహిరంగ సభ ప్రాంతాన్ని పరిశీలించి ఫైనల్ చేయడం జరిగినది. 28వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు సీఎం కందుకూరు విచ్చేసి జరిగే భారీ బహిరంగ సభలో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు.



## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారు

### ఎన్నికల ప్రచారంలో కందుల సోదరుడు వేణుగోపాల్ రెడ్డి, కుమార్తె నందిని రెడ్డి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కి ఒక్క అవకాశం ఇవ్వండి... నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల వేణుగోపాల్ రెడ్డి, కుమార్తె నందిని రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని నాగంపల్లి గ్రామంలో కందుల నారాయణరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ టిడిపి అమలుచేసే సూపర్ సిక్స్ అవగాహన కలిగిం చారు. తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని, ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మారబోయిన బాబురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, మాజీ వైస్ ఎంపీపీ సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కనకం నరసింహారావు, ముప్వా కాటంరాజు, కుందూరు కాశిరెడ్డి, సానికొమ్ము వెంకటనారాయణ, వెలుగొండయ్య, కేసరి వెంకటేశ్వర్లు, కసిబిసి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పేదలకు జీవనోపాధి లేకుండా చేశాడు

### సూపర్ సెక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు
### మద్యం ద్వారా జగన్ లక్ష కోట్ల లూటీ
### రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలి
### ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్





చెరుకుపల్లి, మేజర్ న్యూస్: జగన్మోహన్ రెడ్డి జీవితాలను నిలబెడతాడు అనుకుంటే జీవనోపాధి లేకుండా చేశాడు అని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలం లోని కుంచలవారిపాలెం నుండి ప్రారంభి ంచి రాంభట్ల వారిపాలెం, కావూరు గ్రామా లలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మద్యపాన నిషేధం హామీను తుంగలో తొక్కి లక్ష కోట్లు దోచుకున్నారు. హానికర మైన మద్యాన్ని అమ్ముతూ ప్రజల ఆరోగ్యం తో ఆడుకుంటున్నారు. నకిలీ మద్యంతో దోచుకున్న డబ్బులు కంటైనర్ల ద్వారా ఎన్నికల ఖర్చు కోసం వైసీపీ నాయకులకు పంపిస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎంతగానో ఆశపడ్డారు అలాంటి వారి జీవితాలలో వైకాపా ప్రభుత్వం ఏకంగా ఇసుక తుఫాన్ సృష్టించింది. ఈ ప్రభు త్వంలో నిర్మాణరంగం కుదేలైంది. తెలుగు దేశం పార్టీ అమలు చేసిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేసి సరఫరాను నిలిపి వేయడంతో పెద్ద సంఖ్యలో కార్మికులు రోడ్డున పడ్డారు. ఇలా అన్ని వర్గాల వారి జీవితాలను జగన్మోహన్ రెడ్డి సర్వ నాశనం చేశారు అని ఆయన అన్నారు. వైసిపి నాయకుల మాయ మాటలు నమ్మొద్దు. మళ్లీ మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతారు మీరు ఓట్లు వేసి మోసపోవద్దు. ఓటు వేసి నష్టపోయాం, మళ్లీ ఓటు వేసి నష్టపోవద్దు అని ప్రజలను కోరారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి మేని ఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే ప్రతి అవ్వ, తాతకు నెలకు 4000 పెన్షన్ ఇంటి వద్దకే వస్తుంది. వికలాంగుల కు 6000 పెన్షన్, నిరుద్యోగ యువతలకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు 1500 రూపాయలు, అమ్మకు వందనం కింద ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది పిల్లలకు 15 వేలు రూపాయలు ఇలా అనేకమైన సంక్షేమ పథకాలు అందించటా నికి ఉమ్మడి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఆయన తెలిపారు. కావున ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమం కోసమే నా తపన

### ఎన్నికల రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజల క్షేమం కోసమే నేను తపన పడుతున్నానని ఎన్ డి ఏ కూటమి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి శుక్రవారం సాయంత్రం మండలంలోని కోడి గుంపల, బొట్లగూడూరు గ్రామాలలో నిర్వహించిన రోడ్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నామినేషన్ రోజున స్వచ్ఛందంగా వేలాదిమంది తరలివచ్చి తన నామినేషన్‌కు మద్దతు ఇచ్చారంటే జనాల్లో మార్పు ఎంత బలియంగా ఉందో అర్థమవుతుంది అన్నారు. ప్రజలు రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నా రన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, మార్నేని రామకృష్ణ, పువ్వాడి రామారావు, ఆడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), గుంటుపల్లి శ్రీనివాసులు, కోటపాటి నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, బైరెడ్డి నాగార్జున రెడ్డి, పునుగుపాటి మాల్యాద్రి, కోట చిన్న వెంకటేశ్వర్లు,దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఒకటవ వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మాగుంట చందనారెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలో 1వ వార్డ్‌లో "ఇంటింటికి మన కందుల "ఎన్నికల ప్రచారం మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందనారెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కందుల వసంత లక్ష్మి , నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు , జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, మరియు 1 వార్డ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.






## వివాహ వేడుకల్లో దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా మధ్యాహ్నం నగరంలోని 44వ డివి జన్‌లో బొడంపూడి జయరామయ్య కుమారుని వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన సత్య నారాయణస్వామివ్రతం కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం నగరంలోని బచ్చుల బాలయ్య ఫంక్షన్ హాల్ నందు ఆవుల విజయ్ భాస్కరరావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి

- మాగుంట, దామచర్లను గెలిపించండి
- రంగారాయుడు చెరువు కట్ట, పార్కులో కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపును కాంక్షిస్తూ కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. శుక్రవారం ఒంగోలులోని రంగారాయుడు చెరువు, గాంధీ పార్క్‌లో ప్రచారం నిర్వహించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి సతీమణి గీతా లత, మరదలు మాగుంట సహన రెడ్డి, దామచర్ల సతీమణి దామచర్ల నాగ సత్యలతలు ప్రతీ ఓటర్‌ను కలిసి సైకిల్ గుర్తుకు ఓటేసి దామచర్ల, మాగుంటను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతా ప్రసాద్, ఆళ్ల శ్రీనివాస రెడ్డి, తదితర నాయకులు మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రచార కార్యక్రమం మరియు పార్టీలో చేరికలలో ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవరెడ్డి, కొండపి శాసన సభ అభ్యర్థి డోల బాలవీరాంజనేయస్వామి, యువ నాయకులు దావచర్ల సత్య పాల్గొన్నారు. టిడిపి, జనసేన, బీజేపీ మండల నాయకులు, గ్రామనాయకులు, అధ్యక్షులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## మాగుంట, ఉగ్ర రోడ్డుషోను విజయవంతం చేయండి

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం సాయంత్రం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి అసెంబ్లీ టిడిపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పర్యటన రోడ్డుషో విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు టిడిపి మిత్ర పక్షాల శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం యంపీ అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డికి ఘనస్వాగతం పలికి అనంతరం ప్రధానరహదారి వెంబడి రోడ్డుషో నిర్వహించి అనంతరం స్థానిక బస్టాండు కూడలివద్ద సభ నిర్వహించనున్నట్లు తెలియచేశారు. మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రోడ్డుషో విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో టీడీపీ నాయకులు తెలిపారు.




## వివాహ వేడుకలో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు శుక్రవారం జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. మండలంలోని వాడరేవు గ్రామానికి చెందిన గోసాల భైరవస్వామి కుమారుడు జగన్నాథం-భవానీల వివాహ వేడుకు కరణం వెంకటేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూ వరులకు అంక్షితలు వేసి, అభినందించి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆసాది అంకాలరెడ్డి, మచ్చా సువార్త, చొడిపిల్లి తాతారావు, సిరిపిల్లి యేసు, పిక్కి కొండబాబు, పిక్కి సామ్యూల్, ఓసిపిల్లి రాంబాబు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు పాల్గొన్నారు.



## ముగిసిన యూ నెక్స్ట్ శిక్షణా శిబిరం

చీరాల, మేజర్ న్యూస్: ఎస్‌కెబిఎన్‌ఎమ్ ఐటీఐ కళాశాలలో గత నెల రోజుల నుంచి నిర్వహిస్తున్న శిక్షణా శిభిరం ముగిసినట్లు ప్రిన్సిపాల్ ఎస్ఏ సత్తార్ మరియు చేంజ్ మేకర్ కె రామకృష్ణారెడ్డిలు అన్నారు. మండలంలోని ఈపూరు పాలెం ఐటీఐ కళాశాలలో శుక్రవారం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్ధులకు అర్హత పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్తార్ మాట్లాడుతూ ఆంగ్ల భాషపై పట్టు, జీవన నైపుణ్యం, నైతిక విలువలు, విద్యార్ధుల జీవితానికి ఎంతో కీలకమని గుర్తు చేశారు. శిక్షణా కాలం పూర్తి చేసుకున్న విద్యార్ధులు అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెవి బాబావలి, కేవీపీ శేషయ్య, జె శైలజ తదితరులు పాల్గొన్నారు.



## కందుకూరు అసెంబ్లీలో 24 నామినేషన్లు ఆమోదం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు అసెంబ్లీ పరిధిలో దాఖలైన నామినేషన్లకు అధికారులు స్క్రూట్నీ నిర్వహించారు. 25 మంది నామినేషన్లు దాఖలు చేయగా అందులో ఒక నామినేషన్‌ను తిరస్కరించారు. 24 నామినేషన్లను ఆమోందించడం జరిగింది. తిరస్కరణకు గురైన నామినేషన్‌కు సంబంధించి టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ ఆమోదం లభించడంతో ఆయన భార్యపేరిట వేసిన నామిషన్‌ను తొలగించారు.

## ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కంభం పట్టణానికి చెందిన వైయస్సార్‌సీపీ మైనారిటీ నాయకుడు షేక్ రజాక్ బాషా వైసిపిని వీడి తెలుగుదేశం కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి

### - జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం : జంకె

### - జగన్నాథపురం, సీతానగలవరం గ్రామాల్లో అన్నా రాంబాబు ఎన్నికల ప్రచారం




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జగన్నాధపురం, సీతా నాగులవరం, తుమ్మల చెరువు గ్రామంలో శుక్రవారం మార్కాపురం నియోజక వర్గ వైకాపా అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నాకు పోటీ చేసే అవకాశం వచ్చిందని, నేను ముఖ్యమంత్రితో ఆరోగ్యం సరిగా లేదని చెప్పినప్పటికీ లేదన్నా నీలాంటి మంచి వ్యక్తి తప్పనిసరిగా పోటీ చేయాలని, నీ సేవలు ప్రజలకు అందించాలని తెలపటంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారము మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడం జరుగుతుందని, నేను రాజకీయంగా ఏదో లబ్ధి పొందామని, వ్యాపారాలు చేసుకోవాలని కానీ నేను పోటీ చేయడం లేదని, మీ ఆస్తులు, కబ్జాలకు గురి కాకుండా చూసుకునే బాధ్యత నాదని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా, కుల మతాలకు అతీతంగా అర్హత కలిగినటువంటి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటం జరిగిందని, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాలంటే మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, కావున ప్రతి ఒక్కరూ ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి నన్ను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఈ గ్రామాల ప్రజలు చూపించినటువంటి ప్రేమ అభిమానాలను నేను ఎన్నటికీ మరిచిపోనని తెలిపారు. ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు వైకాపా పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే, ప్రస్తుతం కొనసాగుతున్నటువంటి సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందాలంటే మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ మీ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. గ్రామంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

ప్రచార కార్యక్రమంలో గడపగడప తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మార్కాపురం నియోజక వర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ, సురెడ్డి భూలక్ష్మి రామ సుబ్బారెడ్డి, జడ్పిటిసి వెన్నె ఇందిరా హనుమారెడ్డి, మండల కన్వీనర్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇద్దరి నామినేషన్‌లు తాత్కాలిక నిలిపివేత

### –శనివారం ఉదయం 10గంటల వరకు అవకాశం

### –ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణరెడ్డి

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలో ఇద్దరి అభ్యర్థిల నామినేషన్‌లను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌తో పాటు మరో స్వతంత్ర్య అభ్యర్థి నామినేషన్‌ను తాత్కాలికంగా ఈసీ సూచనల మేరకు నిలిపివేశామన్నారు. నామినేషన్ పేపర్లలో అఫిడివిట్‌లలో వివరాలు సక్రమంగా పొందుపరచలేనందున నామినేషన్‌లను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. పూర్తి వివరాలు సంబంధిత శాఖ అధికారుల ద్వారా వాటిని నిరూపించేందుకు శనివారం ఉదయం 10గంటల వరకు అవకాశం కల్పించామని సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆపై ఎలక్షన్ కమీషన్ సూచనలను తప్పక పాటిస్తామని ఇద్దరి అభ్యర్థుల వివరాలను నేడు వెల్లడిస్తామని సూర్యనారాయణరెడ్డి విలేకర్లతో అన్నారు.



## నూతన వైద్యశాల ప్రారంభోత్సవంలో గురజాల శ్రీనివాసులు

పామూరు, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని నందిపేట మండలం మండల కేంద్రంలో ఆర్మూర్ బైపాస్‌లో నూతనంగా నిర్మించిన భవాని వైద్యశాల ప్రారంభోత్సవంలో శ్రీ కుమ్మర శాలివాహన సంఘ అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి శుక్రవారం పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సిద్ధి వినాయక వైద్యశాల డాక్టర్ నాగేష్, భవాని వైద్యశాల యజమాన్య సిబ్బంది చీరలదిన్నె మల్లికార్జున రావు, సుదర్శన్, భూమేష్, మల్లేష్ పాల్గొన్నారు.



## వైకాపా అభ్యర్థులను గెలిపించండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గం వైకాపా అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 24వ వార్డు కౌన్సిలర్ బుస్సెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, పోలేపల్లి లక్ష్మీనారాయణ, రామడుగు గోపి, బుసెట్టి నారాయణ, బిందు, శ్వేత, ఆరుద్ర, హరి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## ఇంటింటి ప్రచారంలో భాగ్యసీమ చౌదరి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబ సంక్షేమం కోసంఆర్థికంగా అందర్నీ ఆదుకోవాలన్న ఆశయంతో పాలన చేస్తున్నారని అందుకు మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరుతూ తాటిపర్తి చంద్రశేఖర్



త్రిపురాంతకం గ్రామంలో స్థానిక పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారం చురుగ్గా నిర్వహించారు. అందుకు మంచి స్పందన రావడంతో నేతలు సొసైటీ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, రాజుపాలెం ఎంపీటీసీ జ్యోతి రెడ్డి, స్థానిక సర్పంచ్ వెంకటలక్ష్మి, బీసీ నాయకులు మురారి గాలయ్య యాదవ్, ఎస్సీ నాయకులు లాజరు, సుబ్రమణ్యం, ప్రసాదు, స్థానిక మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అసమర్థపాలకుడిగా చరిత్రలో నిలిచిన జగన్ రెడ్డి

## కొటికలపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్





అద్దంకి, మేజర్ న్యూస్ : రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని నడిపిన జగన్ రెడ్డి అసమర్థ పాలకుడిగా చరిత్రలో నిలిచిపోతాడని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొటికలపూడి గ్రామంలో శుక్రవారం రాత్రి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ప్రజా సమస్యలు వింటూ ముందుకు సాగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతు వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతున్నాడని, ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్ళుగా మారనున్నాయని ఎమ్మెల్యే అన్నారు. రైతుల బాధలు చూసి చంద్రబాబు నాయుడు అన్నదాతకు ఏడాదికి 20,000 ప్రకటించటమే కాకుండా ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ అందించడం జరుగుతుందని తెలిపారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు పూర్తిస్థాయిలో అమర్చుకపోవటం ఈ ప్రభుత్వంకు రైతులు, ప్రజల పట్ల ఉన్న ఆసక్తి ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. అధికార పార్టీ నేతలు ఇసుకను తరలించడం కోసమే ఒక పథకం ప్రకారం ప్రాజెక్టు గేటు దెబ్బతినేలా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికీ గుండ్లకమ్మ నది పరివాహక గ్రామాలు మోదేపల్లి, కుంకుబాడు, మనికేశ్వరం, అనమనమూరు గ్రామాలలో అర్ధరాత్రులు ఇసుకను తోడుతూ పెద్దపెద్ద ట్రక్కులతో అక్రమంగా రవాణా చేస్తున్నా మైనింగ్ అధికారులు కిమ్మనకుండా ఉండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధిపై కోలుకోలేని దెబ్బ కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అసమర్థత నిర్ణయాలతో గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రమాదంలో పడిందని అందుకొరకే ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందని రాబోయే భావితరాల భవిష్యత్తుకు మే 13న జరగనున్న ఎన్నికలు దిశా నిర్దేశం చేయనున్నాయని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం

### - గొట్టిపాటి హర్షవర్ధన్

అద్దంకి, మేజర్ న్యూస్: కూటమితోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ తనయుడు హర్షవర్ధన్ అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని 5వ వార్డు నందు శుక్రవారం సాయంత్రం కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన కుమారుడు హర్షవర్ధన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణప్రసాద్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొట్టిపాటి రవికుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించి, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన చేస్తామని చెప్పారు.




దోమల నివారణ, వీధి దీపాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే చంద్రబాబు లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, భాజాపా కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీని దించేద్దాం

### - ఎంపీ అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర విస్తృత ప్రచారం

పామూరు, మేజర్ న్యూస్ : ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ల కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయం అని కనిగిరి నియోజకవర్గంలో మార్పు స్పష్టంగా కనిపిస్తుందని వైసీపీని గద్దె దించడం ఖాయం అయిందని తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట



శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మండలంలోని కోడిగుంపల, బొట్ల గూడూరు గ్రామాలలో ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిర్వహిస్తున్న రోడ్ షో కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా రోడ్ షో కార్యక్రమం వద్దకు తరలివచ్చారు.కూటమి శ్రేణుల కేరింతలతో మండలంలో ప్రచారం రోడ్ షో ముమ్మరంగా సాగింది. జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ



అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో ఓటమి అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధిని సాధించుకోవాలని కోరారు. ఐదేళ్ల వైకాపా అరాచక పాలనకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికలలో ఎంపీగా తనను, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), మార్నేని రామకృష్ణ, గురజాల శ్రీనివాసులు ప్రజాపతి, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, గుంటపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బైరెడ్డి జయరామిరెడ్డి, మోరుబోయిన గంగరాజు యాదవ్,షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, షేక్.సందాని, కొండిశెట్టి రమణయ్య, పునుగుపాటి మాల్యాద్రి, కోట చిన్న వెంకటేశ్వర్లు, గుర్రాల నాగేశ్వరరావు, కోటపాటి రాజా, కోటపాటి నరసింహారావు, కోట చిన్న వెంకటేశ్వర్లు, బైరెడ్డి నాగార్జున రెడ్డి, రావి నాగర్జున చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే పేపర్ ఫ్యాక్టరీ కందుకూరు కి తీసుకొస్తా

### - కాంగ్రెస్ ప్రచారంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు

కందుకూరు మేజర్ న్యూస్ : కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఉలవపాడు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.వారికి రాష్ట్ర నాయకత్వం అపూర్వ ఘన స్వాగతం పూలమాలలు వేసి భారీ బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారుపలికారు.ఘన స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం,కందుకూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గౌస్ మొయిద్దీన్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఘన స్వాగతం పలికారు.అనంతరం ర్యాలీగా పాదయాత్ర చేసుకుంటూ వేలాదిమంది కార్యకర్తలతో ఉలవపాడు స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ప్రచారం ప్రారంభించారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమ్మేళనంలో కొప్పుల రాజు మాట్లాడుతూ కేంద్ర ఉపాధి పథకం కింద 400 రూపాయలు రోజుకి కూలీలకు ఇచ్చే విధంగా కాంగ్రెస్ మేనిఫెస్టో తయారు చేశామని.కందుకూరు నియోజకవర్గానికి భారీ పేపర్ ఫ్యాక్టరీ తీసుకువచ్చి 20 వేల మందికి ప్రత్యక్షంగా మరో 10 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తానని కందుకూరు పట్టణాన్ని మణిహారంగా తీర్చిదిద్దుతానని నన్ను అఖండ మెజారిటీతో పార్లమెంటుకు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగు తమ్ముళ్లు

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని హాజీపురం ఎస్సీ కాలనీలో మల్లెల సునీల్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి తాతపూడి బుజ్జి, గాయం సుబ్బారెడ్డి, గోన ఇర్మియ, మల్లెల కోటేష్, తదితర తెలుగుదేశం నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## వివాహ వేడుకల్లో టిడిపి నేతలు

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని నారాయపల్లి



గ్రామంలో కేతబోయిన గంగాభవాని వివాహ వేడుకల్లో పాల్గొని పెండ్లి కుమార్తెను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, నారాయణపల్లి గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక బరోసా కల్పించింది తెదేపా

### - గొట్టిపాటి ఝాన్సీ

అద్దంకి, మేజర్న్యూస్: మహిళలకు భరోసాతో పాటు ఆర్థిక చేయూత కల్పించింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సతీమణి ఝాన్సీ అన్నారు. కొరసపాడు మండలం బొల్లవరపాడు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఎర్రం చిన్న పోలిరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. భూములు కోల్పోయిన రైతులకు నాటి ధర ప్రకారం డబ్బులు చెల్లించి రైతులకు ప్రజలకు తాగు సాగునీరు అందిస్తామన్నారు.




బాధితుల పక్షాన అండగా ఉండాల్సిన ప్రభుత్వం రైతులపైనే కోర్టుకు వెళ్లిన రైతు వ్యతిరేక ప్రభుత్వంగా వైసిపి పార్టీ చరిత్రపుటంలో నిలిచిందన్నారు. అక్కా చెల్లెమ్మలను ఆర్థికంగా ప్రోత్సహించి అన్ని విధాల అండగా ఉంటానన్న సీఎం జగన్ మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. సంక్షేమ పథకాల పేరుతో మహిళలను మోసం చేశారని టిడిపి హయాంలో మహిళలకు పలు రంగాల్లో నైపుణ్యం శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి ప్రోత్సాహాన్ని ఇచ్చిందని కానీ నేడు వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెదేపా ప్రభుత్వం మహిళలకు భరోసాతో పాటు ఆర్థిక చేయూత కల్పించేలా కేంద్రాలు ఏర్పాటు చేసి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధికి దోహదపడితే జగన్ జమానాలో అవేమీ లేకుండా పోయాయని అన్నారు.

## వైభవంగా చావా శ్రీనివాసులు కుమార్తె వివాహం

### - నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు

పామూరు, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన చావా శ్రీనివాసులు - సుజాతల కుమార్తె వింధ్య, సిఎస్ పురం పట్టణానికి చెందిన ఉప్పు గండ్ల మాల కొండయ్య - అన్న పూర్ణల కుమారుడు మధు వివాహం శుక్రవా రం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. పట్ట ణంలోని సత్యనా రాయణ స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమంలో పలువురు పాల్గొని నూతన వధూ వీరులు వింధ్య - మధు లను ఆశీర్వదించి వివాహా మహోత్సవ శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

